నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

చిత్తూరు తిరుపతి

బుధవారం 15 అక్టోబర్ 2025












## కలెక్టర్ గారూ..! చర్యలు తీసుకోండి

### ఇష్టానుసారంగా ప్రైవేట్

# ఆసుపత్రులు



- మానవత్వం మరచి నిరుపేదలను సైతం దోచేస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులు
- కమర్షియల్ కాంప్లెక్స్‌లలోనూ ఆసుపత్రులకు అనుమతులు
- లోలోపల భారీ ఎత్తున జిల్లా అధికారులకు ముడుపులు సమర్పణ
- అన్నీ తెలిసినా.. తెలియనట్టు నటిస్తున్న జిల్లా వైద్యాధికారి
- యాజమాన్యానికి అక్షయ పాత్రగా ఆరోగ్యశ్రీ
- ధనికులకే కాదు.. పేదలకూ మంచి వైద్యం అందించాలి...

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** పూర్వం వైధ్యో నారాయణ హరి అంటారు ప్రజలు, రోగులు, దాని అర్థం వైద్యుడు దేవుడితో సమానం అన్న మాట, ఇప్పుడు నడుస్తుంది వైద్యో ధనార్జితం హరి అంటున్నారు వైద్యం నికార్చయిన ఆదాయ వృత్తి. ఇందులో నష్టపోవడం అంటూ ఉండదు. పేదల నుంచి డబ్బులు గుంజుకోవడం మాత్రమే ఈ కార్పొరేట్ ఆస్పత్రుల్లో అందుతున్న వైద్యం లక్ష్యం. తాము అద్దెకు తీసుకున్న భవనాలకు కరెంటు బిల్లు, మెయింటెన్స్, పారిశుద్ధ్యం వంటి చార్జీలు కూడా రోగుల వైద్య ఖర్చుల్లో చేర్చస్తున్నారనే ఆరోపణలున్నాయి. కార్పొరేట్ ఆస్పత్రులు ఇచ్చే బిల్లుల్లో అవేవి పైకి కనిపించకపోయినా వాటి అంతరార్థం మాత్రం ఇదే ఆస్పత్రికి వచ్చిన రోగి కార్పొరేట్ ఆస్పత్రిని, అక్కడున్న డాక్టర్లు, సిబ్బందికి జీతాలు చెల్లించాల్సిన దయనీయ స్థితి. వైద్యం ఇంత అధ్వానంగా మారి పేదవాడి అస్తులు హారతి కర్పూరంగా కరిగిపోతున్నా జిల్లా వైద్యాధికారులు మాత్రం ఏదీ పట్టించుకోరు. ఎందుకంటే వారికి అందాల్సిన మామూళ్లు అందిపోతుండటమేనని, అందువల్లే వారు తమ కార్యాలయాల్లో కూర్చుని నిద్రోడుతూ.... చాలా బిజీగా ఉన్నట్లు డ్రామాలు ఆడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

### అద్దె భవనాల్లోనే కార్పొరేట్ వైద్యం

తిరుపతి ఆధ్యాత్మిక క్షేత్రంగానే కాకుండా విద్య, వైద్య క్షేత్రంగా ఎంతో అభివృద్ధి చెందిన చెందుతుంది , తిరుపతి కార్పొరేషన్ పరిధి లో హాస్పిటల్స్ రెండు వందలకు పైగానే ఉంటాయి. వీటిలో ఎక్కువ అస్పత్రులు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. బిల్డర్ తో ముందుగానే మాట్లాడుకుని తమకు అనుకూలంగా భవన నిర్మాణం చేయించుకొని అందులోకి దూరిపోతున్నారు. ఇక అక్కడ నుంచి అన్నీ అద్దె పద్ధతిలోనే తమ వ్యాపారాన్ని నడిపిస్తారు. అద్దెకు తెచ్చుకున్న అత్యవసర వైద్యం కూడా అందిస్తారు. అన స్టీషియన్ సైతం లేని కార్పొరేట్ ఆసుపత్రులు మిగతా 5లో..

## పిడుగుపాటుకు 30 మేకలు మృత్యువాత

సుమారు రూ.3లక్షల నష్టం..



8 లో




4 లో

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కడ పీడీ

- సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశం
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు
- 24 గంటలు రోగులకు వైద్య సేవలు అందే విధంగా పటిష్ట చర్యలు



5 లో

## రాష్ట్రంలో తొలిసారిగా టాటా నెర్వ్ కేంద్రం ప్రారంభం

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

# తిరుమలలో యాచకుల అనధికారిక హ్యాకర్ల తరలింపునకు ప్రత్యేక చర్యలు..జిల్లా ఎస్పీ

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుమల కొండపై భద్రతా పరమైన కారణాల దృష్ట్యా, అనుమతి లేకుండా నివసిస్తున్న వ్యక్తులపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ టిటిడి సివిఎస్ఓ మురళీకృష్ణ, ఐపీఎస్ ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా పోలీసులు, టిటిడి విజిలెన్స్ హెల్త్ అండ్ శానిటేషన్ శాఖ సంయుక్తంగా గత మూడు రోజులుగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం కళ్యాణకట్ట సమీపం, ఎస్వీ షాపింగ్ కాంప్లెక్స్, పిఏసీ, నందకం, సిఆర్ఓ ఆఫీస్, జిఎన్‌సి ప్రాంతాల్లో దీర్ఘకాలంగా నివసిస్తున్న యాచకులు అనధికారిక హ్యాకర్లను గుర్తించి వారిని తిరుమల నుండి తరలించే చర్యలు తీసుకోవడం జరిగింది. ఇటీవల కొంతమంది స్థానిక హోటళ్లలో పనిచేస్తూ భక్తుల కోసం ఏర్పాటు చేసిన షెడ్లు, హాళ్లను ఆక్రమించి అక్కడే బస చేస్తూ ఉన్నారని గుర్తించడం జరిగింది వీరిలో కొందరి మధ్య తరచూ గొడవలు జరుగుతుండటంతో శాంతిభద్రతలకు అంతరాయం కలుగుతోంది. దీనిని నివారించేందుకు తిరుపతి పోలీసులు, టిటిడి విజిలెన్స్, హెల్త్ అండ్ శానిటేషన్ శాఖ సంయుక్తంగా నిర్వహించిన ఈ ప్రత్యేక డ్రైవ్‌లో గత మూడు రోజుల్లో 187 మంది యాచకులు అనధికారిక హ్యాకర్లు గుర్తించబడి తిరుమల నుండి కిందకు తరలించడం జరిగింది. అలాగే 73 మంది అనుమానితుల వేలిముద్రలు సేకరించి రికార్డులు పరిశీలించబడ్డాయి. ఈ సందర్భంగా పోలీసులు స్థానిక హోటళ్ల యజమానులు, టీ షాపులు చిల్లర వ్యాపార నిర్వాహకులకు సూచనలు చేశారు. ఇకపై కూడా ఇటువంటి డ్రైవ్‌లు తరచుగా నిర్వహిస్తూ అనుమానితులను, అనధికారిక హ్యాకర్లను, యాచకులను తరలించే చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.





తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., మాట్లాడుతూ భక్తుల భద్రత, తిరుమల పవిత్రత కోసం ఇలాంటి చర్యలు నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు. అనుమతి లేకుండా తిరుమలలో నివసించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నింద్ర మండలలో అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

**నగరి మేజర్ న్యూస్** నగరి నియోజకవర్గం నింద్ర మండలం ఆత్తూరు గ్రామంలోని ప్రభుత్వ వెలుగు కార్యాలయంలో సుమారుగా 2 టన్నుల బియ్యాన్ని తమిళనాడుకు తరలించేందుకు కొందరు రేషన్ మాఫియాలు నిల్వ చేసి వుంచారు. విషయం తెలుసు కున్న నింద్ర ఎస్ఐ మల్లికార్జున్ నిల్వ ఉంచిన అక్రమ రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచిన వారికోసం పోలీసులు వివరాలు ఆరా తీస్తున్నారు.



## జాతీయ సెమినార్ బ్రోచర్ ఆవిష్కరణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్ :** అంబేడ్కర్ గ్లోబల్ న్యాయ కళాశాల వేదికగా డిసెంబర్ 13వ తేదీ నుంచి రెండు రోజుల పాటు విద్యార్థుల నాలెడ్జ్ షేరింగ్, నూతన అంశాలపై అవగాన వంటి అంశాలపై జాతీయ సదస్సు నిర్వహించనున్నారు. ఈ మేరకు జాతీయ సదస్సుకు సంబంధించిన బ్రోచర్ ను కళాశాల ఛైర్మన్ డాక్టర్ తిప్పారెడ్డి మంగళవారం కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని నలుమూలల నుంచి ఎంతో మంది లా విద్యార్థులు, పరిశోధకలు జాతీయ సదస్సుకు హాజరుకానున్నారని అందుకు సంబంధించిన అన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భావి భారత విద్యార్థులకు ఇలాంటి సదస్సులు మరింత జ్ఞానాన్ని అందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బిజయ కుమార్ బెహెరా, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ఉపాధ్యాక్షులు, అధ్యాపకులు పాల్గొన్నారు.




## ఢిల్లీ పర్యటనలో సీఎం, మంత్రి నారా లోకేష్‌లతో ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఢిల్లీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లతో పర్యటించారు. ఈ సందర్భంగా హైటెక్ సిటీతో నాడు ప్రపంచ పటంలో హైదరాబాద్ పేరు మార్మోగించిన చంద్రబాబు నాయు డు నేడు విశాఖలో గూగుల్ కంపెనీ రాకతో నవ్యాంధ్ర పేరు మార్మోగేవిధంగా చరిత్ర సృష్టించనున్నారు. ఢిల్లీలో తాజ్ మాన్ సింగ్ హోటల్‌లో గూగుల్ ప్రతినిధులతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ చర్చలు జరిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్ సంస్థతో ఒప్పందం కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ పార్లమెంట్ సభ్యులుతో కలిసి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.



## సిపిఆర్‌పై అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన అవసరమని ప్రిన్సిపల్ డాక్టర్ సి భువనేశ్వరి అన్నారు. పద్మావతి మహిళా జూనియర్ కళా శాలలో జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కోఆర్డినేటర్ శివ కుమార్ ఆధ్వ ర్యంలో మంగళవారం సిపిఆర్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన డాక్టర్ ప్రతీత్ సిపిఆర్ పై విస్తృత అవగాహన కల్పించి వయసుతో సంబంధం లేకుండా వస్తున్న గుండెపోటును విద్యార్థులు సమయ స్ఫూర్తితో వ్యవహరిస్తూ సిపిఆర్ ఎలా చేయాలో తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు, విద్యార్థినిలు రెడ్ క్రాస్ సొసైటీ వారికి అభినందనలు తెలియజేశారు.



### పద్మావతి మహిళా డిగ్రీ పీజీ కళాశాలలో

విద్యార్థులకు సిపిఆర్ పై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా రెడ్ క్రాస్ సెక్రటరీ డాక్టర్ ప్రతీత్ విద్యార్థులకు నమూనా ద్వారా ప్రయోగాత్మకంగా సిపిఆర్ చేసే పద్ధతిని వివరించి సిపిఆర్ వలన కలిగే ఉపయోగాలను తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. నారాయణమ్మ మాట్లాడుతూ వ్యక్తులు అపస్మారక స్థితిలో, శ్వాస తీసుకోలేని పరిస్థితిలో ఉన్నప్పుడు గుండెపోటు, విద్యుత్ షాక్ ప్రమాదానికి గురైన సమయంలో సిపిఆర్ ను వినియోగించి వారిని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ట్రెజరర్ సుబ్బారావు, డాక్టర్ వి లక్ష్మీ, డాక్టర్ జి లక్ష్మీ సంధ్య, అధ్యాపకులు డాక్టర్ జి.శ్రీవాణి, డాక్టర్ కె.చెంచులక్ష్మి, ఉమారాణి విద్యార్థులు పాల్గొన్నారు.




## మామిడి రైతు మిత్రులకి విజ్ఞప్తి

### రాజకీయ పార్టీలకు అతీతంగా జరిగే మామిడి రైతు ఆక్రందన సభ

**బంగారుపాల్యం, మేజర్‌న్యూస్:** బంగారుపాలెం మండలం నందు రేపు జరగబోవు బంగారుపాలెం మార్కెట్ యార్డ్ వద్ద 10 గంటలకి నిర్వహించ దలచిన మామిడి రైతు ఆక్రందన సభకి గ్రామస్థాయి నుండి మండల స్థాయి నియోజకవర్గస్థాయి జిల్లా స్థాయి మామిడి రైతులందరూ తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ 10 మంది తోటి మామిడి రైతులను తీసుకువచ్చేలా ప్రయత్నించాలన్నారు. రైతులందరూ వచ్చేటప్పుడు పచ్చ కండువాలు తో రావలసిందిగా మనవి చేయి చేయి కలుపుదాం మామిడి రైతులను కాపాడుకుందాం జై కిసాన్ అంటూ మామిడి రైతు సంఘం పిలుపునివ్వడం జరిగినది.

# సమయస్ఫూర్తితో బాలుడి ప్రాణాన్ని కాపాడిన పాకాల పోలీసులు

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పాకాల పోలీసులు తమ సమయస్ఫూర్తి, సేవాభావం, అప్రమత్తతతో ఒక బాలుడి ప్రాణాన్ని కాపాడి మానవత్వం చాటుకున్నారు.పాకాల భారతమిట్ట 7వ క్రాస్ ప్రాంతంలో నివసిస్తున్న దిలీప్ కుమార్, కుమారుడు అఖిల్ (15)చంద్రగిరి గవర్నమెంట్ బాయ్స్ హైస్కూల్ అండ్ కాలేజ్‌లో పదవ తరగతి చదువుతున్నాడు. సోమవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో, అఖిల్ మొబైల్ ఫోన్‌లో ఇన్‌స్టాగ్రామ్ ద్వారా చాటింగ్ చేస్తున్నాడని గమనించిన తల్లి, మొబైల్ తీసుకుని ఇవ్వకుండా ఉంచడంతో, ఆగ్రహానికి గురైన బాలుడు చాకు తీసుకుని రూమ్‌లోకి వెళ్లి తలుపు వేసుకున్నాడు. తరువాత కొద్దిసేపటికే అపస్మారక స్థితికి వెళ్ళిపోయాడు.తల్లిదండ్రుల భయాందోళనలతో డయల్ 112 ద్వారా సమాచారం అందించగా, పాకాల పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీసు సిబ్బంది రమేష్ చెంగయ్య తక్షణమే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. తలుపు బద్దలు కొట్టి బాలుడిని బయటకు తీసి, 108 అంబులెన్స్ ద్వారా కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం బాలుడు ప్రాణాపాయం లేకుండా ఆరోగ్యంగా తిరిగి ఇంటికి చేరాడు.ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ యల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., స్పందిస్తూ ప్రతి సంఘటనపై పోలీసులు సమయస్ఫూర్తితో స్పందించడం వల్ల ప్రజల ప్రాణాలు రక్షితమవుతున్నాయి. ప్రతి పోలీసు సిబ్బంది ఇలాంటి మానవతా దృక్పథంతో ప్రజలకు సేవ చేయాలి అని తెలిపారు. జిల్లా పోలీసులు ప్రజలకు పిలుపునిస్తూ సమస్యలు ఎదురైనప్పుడు భయపడకండి, వెంటనే డయల్ 112 ద్వారా పోలీసులను సంప్రదించండి. మేము ఎల్లప్పుడూ మీతో ఉంటామని జిల్లా పోలీసులు తెలిపారు.



## 16 నుండి ఎస్వీయూలో యువతరంగ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్** ఎస్వీయూలోని స్టూడెంట్ స్టూడెంట్ వెల్ఫేర్, అండ్ కల్చరల్ అఫైర్స్ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 16 17 18 మూడు రోజులు పాటు ఎస్వీయూ వేదికగా యువతరంగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్వియూ కల్చరల్ విభాగం డైరెక్టర్ ఆచార్య మురళీధర్, సమన్వయకర్త డా? పత్తిపాటి వివేక్ తెలిపారు. ఈ పోటీలు ఎస్వీయూ పరిధిలోని 40 డిగ్రీ, పిజి కళాశాల విద్యార్థులకు అంతర్ విశ్వవిద్యాలయాల సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తారు. ఇందులో వక్తృత్వం, సంగీతం, నృత్యం, థియేటర్ ఆర్ట్స్ వంటి 29 విభాగాల్లో ప్రతిభావంతులను ఎంపిక చేశారు. ఇందులో ప్రతిభ చూపిన విద్యార్థులు జోనల్ స్థాయిలో తమిళనాడులోని హిందుస్థాన్ విశ్వవిద్యాలయంలో పోటీలకు పాల్గొంటారని, జాతీయస్థాయిలో సత్యభామ విశ్వవిద్యాలయంలో ఉంటాయని తెలిపారు. 16వ తేదీ ఈ కార్యక్రమాన్ని శాప్ ఛైర్మన్ రవి నాయుడు, యస్వీయూ ఉపకులపతి ఆచార్య నర్సింగరావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభిస్తారని తెలిపారు.

## సిఐ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాల తనిఖీ..

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ఆవరణము వద్ద మంగళవారం సూళ్లూరుపేట సిఐ మురళీ కృష్ణ తన సిబ్బందితో వాహనాలను తనిఖీలు నిర్వహించారు వాహనదా రులు సరైన ధ్రువీకరణ కలిగి ఉండాలని మైనర్లకు వాహనాలను తల్లిదండ్రులు ఇవ్వద్దని అలాగే సరైన పత్రాలు లేని వాహనాలను నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డుపై నడిస్తే సీజ్ చేస్తామని తెలిపారు. సీఐ వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## అండగుండాల రోడ్డుకు మరమ్మత్తులు ప్రారంభం

**తడ, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని అండగుండాల గ్రామానికి ఎట్టకేలకు రోడ్డుకు మోక్షం లభించింది అక్కంపేట జాతీయ రహదారి నుండి అండగుండాల గ్రామం వరకు ఉన్నరు 3 కిలోమీటర్ల తారు రోడ్డు ధ్వంసమైన విషయం తెలిసిందే ఆ రోడ్డులో ప్రయాణం చేయాలంటే ప్రజలకు నరకప్రాయంగా ఉండేది గ్రామస్తులు మార్లు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కి, అధికారులకు రోడ్డు బాగు చేయాలని మొర పెట్టుకోవడంతో మంగళవారం నుండి ఆ రోడ్డును గ్రావెల్ తో గుంతలను పూడ్చేందుకు అధికారులు మూడు లక్షల రూపాయలు కేటాయించగా పనులు ప్రారంభించారు. దీంతో ఆ గ్రామస్తులు ఎమ్మెల్యేకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## చారిత్రాత్మక ఒప్పందంలో ఎమ్మెల్సీ



**గూడూరు, మేజర్‌న్యూస్‌:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్ ఇంటర్నేషనల్ మధ్య జరిగిన చారిత్రాత్మక ఒప్పందం సందర్భంగా తాను పాల్గొనడం సంతోషంగా ఉందని శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణ్‌చక్రవర్తి పేర్కొన్నారు. మంగళవారం దేశ రాజధాని ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్ మధ్య చారిత్రాత్మక ఒప్పందం కుదిరిందన్నారు. విశాఖపట్నంలో 15 బిలియన్ డాలర్ల విలువైన గిగావాట్ స్థాయి ఎఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) డేటా సెంటర్‌ను స్థాపించేందుకు ఈ ఒప్పందం కుదిరిందని తెలిపారు. ఈ డేటా సెంటర్ భారతదేశపు తొలి ఎఐ సిటీకి పునాది వేస్తుందని , అమెరికా వెలుపల అతి పెద్ద ఎఐ మరియు డేటా హబ్‌గా నిలుస్తుందన్నారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్,రియల్ టైమ్ గవర్నెన్స్,మానవ వనరుల అభివృద్ధి మంత్రి నారా లోకేష్‌తోపాటు కేంద్ర మంత్రులు పాల్గొన్న కార్యక్రమంలో తానూ పాల్గొన్నట్లు తెలిపారు.

## వాకాడు ఎంపీపీ కార్యాలయంలో ట్రైనింగ్ ప్రోగ్రామ్



**వాకాడు, మేజర్ న్యూస్:** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో యం సాయి ప్రసాద్ అధ్యక్షతన పై పంచాయితీ కార్యదర్శులు, సర్పంచులకు ట్రైనింగ్ నిర్వహించడమైనది. ట్రైనర్ గా చిన్నయ్య (పంచాయతీ కార్యదర్శి జమీన్ కొత్తపాలెం) వారు వ్యవహరించారు. ఎంపీడీవో సాయి ప్రసాద్ మాట్లాడుతూ ఈ ట్రైనింగ్ ప్రోగ్రాం రెండు రోజులు నిర్వహిస్తారని తెలిపారు. ట్రైనింగ్ నందు ప్రతి ఒక్కరు హాజరయ్యి పంచాయతీ అభివృద్ధికై తోడ్పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోతో పాటు ఇంచార్జ్ డిప్యూటీ ఎంపీడీవో సి.హెచ్ సురేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పీఎం సూర్యఘర్ విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే ఆరణి



**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఏపీ సదరన్ డిస్కం నూతన సిఎండి ఎల్. శివ శంకర్‌ను మంగళవారం మధ్యాహ్నం మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు భేటీ అయ్యారు. ఈ భేటీలో మెరుగైన విద్యుత్ అందించేందుకు అవసరమైన విద్యుత్ సబ్ స్టేషన్ల ఏర్పాటుపై ఇరువురు చర్చించారు. అలాగే అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ నెట్వర్క్ అమలుపై చర్చించారు. పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రజలు వినియోగించుకునేలా ప్రోత్సహించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సిఎండి శివ శంకర్ ను కోరారు. సోలార్ విద్యుత్ వినియోగం పెంచడం ప్రభుత్వ లక్ష్యమని తప్పనిసరిగా పీఎం సూర్యఘర్ పథకాన్ని సక్సెస్ చేసేందుకు ప్రయత్నిస్తామని సిఎండి శివ శంకర్ తెలిపారు.

## సుప్రీం కోర్టు న్యాయమూర్తిపై దాడిని నిరసనగా ధర్నా

**సూళ్లూరుపేట రూరల్, మేజర్ న్యూస్:** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు, సూళ్లూరుపేట మండల రెవెన్యూ కార్యాలయం వద్ద మంగళవారం సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయ్ మీద దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్. ఇందులో బాగంగా మంగళంపాడు,



ఇలుపూరు, నూకలపాలెం గ్రామాలలో సూళ్లూరుపేట ఎం ఆర్ పి ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ కుక్కమల్లి రవి, ఎం ఎస్ పి మండల ఇంచార్జ్ ఉచ్చూరు రఘు , ఎంఎంఎస్ జిల్లా ఇంచార్జ్ మానరం చెంగమ్మ, ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ ఉచ్చూరు శారద, కుమార్ పర్యటించి ధర్నా విజయవంతం చేశారు.

## నేడు చెంగాల్లమ్మ హుండీ ఆదాయం లెక్కింపు

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానము నందు పరాకామణి(హుండీ లెక్కింపు) బుధవారం తేది.16-10-2025 ఉదయం 09:00 గం"లకు దేవదాయశాఖ అధికారుల పర్యవేక్షణలో పరాకామణి(హుండీ లెక్కింపు) కార్యక్రమము జరుగును. ఆసక్తి గల భక్తులు పరాకామణి(హుండీ లెక్కింపు) కార్యక్రమములో డ్రెస్ కోడ్ (పంచే, బన్నియన్) పాటించుచూ పాల్గొనవలసినదిగా ఆలయ సహాయ కమిషనర్ కార్యనిర్వహణ అధికారి బి ప్రసన్నలక్ష్మి కోరారు.

# పర్యాటక అభివృద్ధికి అధికారులు కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లా పర్యాటక అభివృద్ధికి సంబంధిత అధికారులు కృషి చేసి జిల్లాను పర్యాటక రంగంలో ముందంజలో ఉంచే విధంగా సంబంధిత యంత్రాంగం సమిష్టిగా కృషిచేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టరేట్ జిల్లా పర్యాటక మండలి చైర్మన్ సుమిత్ కుమార్ డిఆర్‌ఓ మోహన్ కుమార్ ఆర్డిఓ శ్రీనివాసులు పర్యాటకశాఖ ఆర్డి రవణ ప్రసాద్ దేవదాయ శాఖ సహాయక కమిషనర్ చిట్టెమ్మ, జిల్లా పర్యాటక అధికారి నరేంద్ర కుమార్ లతో జిల్లా పర్యాటక అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటక అభివృద్ధికి తీసుకోవలసిన చర్యల గురించి చర్చించారు. ఇందులో భాగంగా కైగల్ జలపాతం, పులిగుండు కంగుంది, మొగిలి దేవాలయాలలో తీసుకోవాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. అనంతరం ఐరాల బుగ్గమడుగు జలపాతం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను జిల్లా అటవీ శాఖ అధికారి సుబ్బరాజాతో చర్చించారు.

# ఇళ్లు వదిలి వచ్చిన ఇద్దరు పిల్లల్ని తల్లిదండ్రులకు అప్పగింత

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా పాకాల మండలం పోలీసులు తమ సమయస్ఫూర్తి అప్రమత్తతతో సోమవారం 11 సంవత్సరాల వయసున్న ఇద్దరు బాలురను సురక్షితంగా రక్షించారు. పాకాల రైల్వే స్టేషన్ పరిసరాల్లో ఇద్దరు బాలురు అనుమానాస్పదంగా తిరుగుతున్నారని రైల్వే పోలీసు నుండి అందిన సమాచారంపై, పాకాల పోలీసులు వెంటనే స్పందించి అక్కడికి చేరుకుని బాలురను సురక్షితంగా తీసుకువచ్చి ఆశ్రమం కల్పించారు.

**వారి వివరాలు:** కుమ్మర వరుణ్ (12 ) తండ్రి: మోహన్ రాజు. సి. తరుణ్ (11 ) తండ్రి: సురేంద్ర ఏ సూరి ఇద్దరూ శ్రీ సత్యసాయి జిల్లా, చెన్నై కొత్తపల్లి మండలం, మేడాపురం గ్రామానికి చెందినవారు. ప్రాథమిక విచారణలో, బాలురు 11.10.2025 న ఉదయం 9 గంటల సమయంలో ఇంటి నుండి బయలుదేరి తిరిగి వెళ్లకపోవడంతో వారి తల్లి శ్రీలక్ష్మి చిన్నకొత్తపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, అబ్బాయి లు కనబడటం లేదు అని కేసు నమోదు చేయబడింది.తదుపరి చర్యల్లో భాగంగా, పాకాల పోలీసులు చెన్నై కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌తో సమన్వయం జరిపి, అక్కడి నుండి 354 శ్రీరాములు, 922 పోతులయ్య బాలుర తల్లితండ్రులు పాకాల పోలీస్ స్టేషన్‌కి రాగా, ఇద్దరు బాలురను వారి వద్దకు సురక్షితంగా అప్పగించారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ పాకాల పోలీసుల సమయస్ఫూర్తి, సేవాభావాన్ని ప్రశంసిస్తూ అభినందించారు.



**తల్లిదండ్రులకు పోలీస్ శాఖ సూచన**

పిల్లలు బయటకు వెళ్లేటప్పుడు ఎప్పటికప్పుడు వారి స్థానం గురించి తెలుసుకుంటూ ఉండాలి. పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడి, వారి మనోభావాలను తెలుసుకోవాలి. పరిచయం లేని వ్యక్తుల వెంట వెళ్లకూడదని పిల్లలకు చిన్నప్పటి నుంచే అవగాహన కల్పించాలి. ఇలాంటి సందర్భాలు గమనించిన పౌరులు వెంటనే 112 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కి సమాచారమివ్వాలి. తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ప్రజల భద్రతకే ప్రాధాన్యతనిస్తూ, ప్రతి ఘటనలో అప్రమత్తత, సమయస్ఫూర్తి, సేవాముఖతతో ముందుకు సాగుతుంది. ప్రజల భద్రతే మా ధ్యేయం ప్రతి క్షణం ప్రజల సేవలో పోలీసులు ఉంటారని తెలిపారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లకు అభినందనలు



**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ముత్యాలమ్మ దేవస్థానం ధర్మకర్తల మండలి భ్యులుగా బాధ్యతలు చేపట్టిన వారికి తెలుగుదేశం నాయకులు ఘనంగా సన్మానించారు. మంగళవారం ఉదయం గూడూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎఎంసి డైరెక్టర్ మేముల సునీల్‌కుమార్‌ను సన్మానించారు. అదే విధంగా గూడూరు ఎఎంసి చెర్మెన్ చిల్లకూరు నీరజమ్మ పట్టాభిరెడ్డి, డైరెక్టర్లు జాకీర్, ప్రవీణ్‌రెడ్డి, నెల్లటూరు సుప్రజలను సన్మానించారు. దాంతోపాటు ముత్యాలమ్మ ధర్మకర్తల మండలి సభ్యులుగా బాధ్యతలు చేపట్టిన మేకల కమల, మునిశేఖర్‌గౌడ్ తదితరులను కలసి అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీలో పని చేసే వారికి ఎంఎల్‌ఏ పాశం సునీల్‌కుమార్ తగిన గుర్తింపు ఇస్తారనేందుకు ఈ నియామకాలు నిదర్శనమని పేర్కొన్నారు. ఎఎంసి చైర్మన్, డైరెక్టర్లు, ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం కమిటీ సభ్యులును కలసి అభినందనలు తెలిపిన చిల్లకూరు మండల సీనియర్ నాయకులు మాగశంకరయ్య, మండలం ప్రధాన కార్యదర్శి నెలటూరు చిరంజీవి, ఓడూరు కీరవాణి, బండి మురళీకృష్ణ, బల్లవోలు చందు, విక్రమ్ అశోక్ గార, జోగి చిరంజీవి, కొండేటి వేణు, పల్లమాల అనిల్, లింగవరం శ్రీకాంత్, టీడీపీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ముత్యాలమ్మ ఆలయ చైర్మన్‌ని కలిసిన నల్లపరెడ్డి



**కోట, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం తూర్పు కనుపూరు గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మ వారి ఆలయ నూతన చైర్మన్ చిల్లకూరు దశరథరామిరెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు అందజేశారు. శ్రీ శ్రీ శ్రీ తూర్పు కనుపూరు ముత్యాలమ్మ తల్లి దేవస్థాన నూతన కమిటీ చైర్మన్ గా చిల్లకూరు దశరథ రామి రెడ్డి ఆదివారం బాధ్యతలు చేపట్టిన విష యం తెలిసిందే. ఈ నేపధ్యంలో కోట మండలం దొరువుకట్ట గ్రామ నికి చెందిన టీడీపీ నాయకులు చిల్లకూరు దశరథరామిరెడ్డిని ఆయన నివాసంలో టీడీపీ నాయకులు, కోట మాజీ మండల పరిషత్ అధ్య క్షులు నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలు వా కప్పి,పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సంద ర్భంగా వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని ఈ నేపథ్యంలో సేవాగుణం, మంచి మనసు కలిగిన చిల్లకూరు దశరథరామిరెడ్డికి శ్రీశ్రీశ్రీ కను పూరు ముత్యాలమ్మ తల్లి దేవస్థాన నూతన కమిటీ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టటానికి సహకరించిన గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ కి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో వినోద్ కుమార్ రెడ్డి తో పాటు ఉప సర్పంచ్ గాది భాస్కర్, ఎంపీటీసీ షేక్ మొబీన్ భాష,తదితరులున్నారు.

## మామిడి రైతులకు 118.8 లక్షలు సబ్సిడీ విడుదల

**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** మండలంలో 275 మంది రైతులకు 118.8 లక్షల రూపాయలు మామిడి పంట సబ్సిడీ విడుదల చేయడం జరిగిందని ఉద్యాన అధికారి వరప్రసాద్ తెలిపారు. మామిడి రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.4 మామిడి రైతులకు మంగళవారం ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. పెద్దపంజాణి మండలంలో మొత్తం 275 మంది రైతులకు 2970 మెట్రిక్ టన్నుల మామిడి పంటకు గాను 118.8 లక్షల రూపాయల సబ్సిడీ విడుదల చేయడం జరిగిందన్నారు. రైతుల ఆధార్ కు లింకు అయిన బ్యాంక్ ఖాతాలలో సబ్సిడీ జమ అయిందన్నారు.

## నూతన విసికి ఎన్ఎస్‌యుఐ అభినందనలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ నూతన విసీగా బాధ్యతలు చేపట్టిన తాత నర్సింగరావును ఎన్ఎస్ యుఐ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలోని పలు సమస్యలను వీసీ దృష్టికి తీసుకెళ్లారు. పరీక్షల ఫలితాలు చాలా ఆలస్యం అవుతున్నాయని, దీనివల్ల విద్యార్థులు తమ విలువైన సమయం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



ఉన్నత విద్యకు దూరమవుతున్నారని త్వరగా ఫలితాలు విడుదల చేయాలని కోరారు. యూనివర్సిటీలో పదవులు అనుభవిస్తున్న వ్యక్తులను తొలగించి, సామాజిక న్యాయంతో ప్రతిభ కలిగిన వ్యక్తులకు పదవులలో అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీలో ప్రభుత్వ పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ ఏర్పాటు చేయాలని, యూనివర్సిటీలో అన్ని డిపార్ట్మెంట్లలో విద్యార్థుల సంఖ్యను పెంచుతూ బ్యాక్ లాక్ పోస్టులను విడుదల చేయాలని, అకాడమిక్ కన్సల్టెంట్లను, ఎన్.ఎం.ఆర్ ఉద్యోగులను, కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన వీసి అన్ని సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. అనంతరం విసిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జన్నే మల్లికార్జున, జిల్లా అధ్యక్షులు శివ బాలాజీ, ప్రధాన కార్యదర్శి షేక్ మన్సూర్, కార్యదర్శి కుమార్, సిటీ ప్రెసిడెంట్ నిఖిల్, యూనివర్సిటీ కృష్ణ పాల్గొన్నారు.

# ఆరోగ్య కరమైన పిల్లల ద్వారానే ఆరోగ్యకరమైన దేశం నిర్మితమవుతుంది

**ఆరోగ్య కరమైన పిల్లల కోసం ప్రతి తల్లికి పౌష్టికరమైన ఆహారం అందించాలి : కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆరోగ్య కరమైన పిల్లల ద్వారానే




ఆరోగ్య కరమైన దేశం నిర్మితమవుతుందని, ఆరోగ్యకరమైన పిల్లల కోసం ప్రతి తల్లికి పౌష్టికరమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లో జాతీయ పోషకాహార మాసోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పీడీ ఐసీడీఎస్ వసంత బాయితో కలసి పిల్లల తల్లులకు ఆరోగ్య పోషకాలపై కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ అవగాహన కల్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి 2018లో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా వివిధ రకాల పోషకాహారం అందించే కార్యక్రమాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ సెంటర్‌ల ద్వారా అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం ఒక థీమ్ను ఎంచుకుని అన్ని లైన్ డిపార్ట్మెంట్ల సమన్వయంతో అవగాహన మాసాన్ని నిర్వహిస్తున్నారని, ఈ సంవత్సరం పోషణ్ మాహ్ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు పోషకాహార అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వం 6 నెలల నుండి 6 సంవత్సరాల పిల్లలకు, యుక్త వయసు ఆడపిల్లలకు, గర్భిణీలు, బాలింతలకు, బాలమృతం, బాలామృతం ప్లస్ లాంటి కార్యక్రమాల అమలు చేస్తున్నామన్నారు. ప్రోటీన్ డెఫిషియన్సీ వల్ల చిన్న పిల్లలలో మెరాస్మస్, క్వాషియార్కర్, థైరాయిడ్ వంటి వ్యాధులు వస్తున్నాయన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను తమవంతు బాధ్యతగా అందిస్తున్న ఐసిడిఎస్, హెల్త్, ఎడుకేషన్ శాఖలకు అభినందనలు తెలిపారు. ఐసిడిఎస్ పిడి వసంత బాయి మాట్లాడుతూ పోషణ మాసోత్సవం ద్వారా పిల్లలఎదుగుదలకు వారి తల్లులకు ఐసిడిఎస్ ద్వారా అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని టాటా ట్రస్ట్, విజయవాహినీట్రస్ట్, హెల్త్, ఎడ్యుకేషన్, స్కిల్‌డెవలప్మెంట్ వారి సమన్వయంతో నిర్వహిస్తున్నామన్నారు. బెస్ట్ బేబీస్‌గా ఎంపికైన పిల్లల తల్లులకు బహుమతులను, అలాగే ప్రభుత్వ బాలికలవసతి గృహంలో ఉన్న పిల్లలకు ఆటల పోటీలను నిర్వహించి గెలిచిన వారికి జిల్లా కలెక్టర్ వారి ద్వారా బహుమతులను అందించారు. అనంతరం ఐసిడిఎస్ శాఖ ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్స్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించి సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డా.శాంతాకుమారి, డిఈఓ కేవిఎన్ కుమార్, టాటా ట్రస్ట్ మేనేజర్ సుబ్రహ్మణ్యం, విజయ వాహిని ట్రస్ట్ నుండి వీరబాబు, స్కిల్ డెవలప్మెంట్ అధికారి లోకనాథం, ఐసీడీఎస్ జిల్లా నోడల్ అధికారి వాసంతి, సీడీపీఓలు, సూపర్ వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కలెక్టర్, ఎస్పీలను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ తిరుపతి ఎస్పీ ఎల్.సుబ్బారాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి చట్టం, శాంతిభద్రతల పరిస్థితులు, ప్రజా భద్రతా చర్యలు మరియు ప్రజా సంక్షేమ అంశాలపై చర్చించారు. ఎమ్మెల్యే పోలీస్ విభాగం చేపడుతున్న ప్రజా సేవలను అభినందిస్తూ, ప్రజలభద్రత కోసం మరింత సమర్థవంతమైన చర్యలు కొనసాగించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్‌ని మర్యాదపూర్వకంగా కలసిన ఎమ్మెల్యే సూళ్లూరుపేట నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల పురోగతి, ప్రజా సమస్యల పరిష్కారంపై విస్తృతంగా చర్చించారు. ఎమ్మెల్యే ముఖ్య అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. దొరవరిసత్రం మండలం బురదమడుగు గ్రామం వరదలతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ముస్లిం సమాజం వినతి మేరకు ఈద్గా స్థలానికి భూమి కేటాయింపును త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. నాయుడుపేట మున్సిపాలిటీ: ఇండోర్ స్టేడియం నిర్మాణానికి అవసరమైన భూమిని ఎస్ఎఎపి (స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్)కు బదిలీ చేయాలన్నారు. పార్టీ కార్యకలాపాల కోసం తెలుగుదేశం పార్టీ కార్యాలయంకు





తగిన స్థలాన్ని కేటాయించే అంశంపై చర్చించారు. యూరియా సరఫరా: రైతులకు యూరియా సమయానికి, సరిపడ మోతాదులో అందుబాటులో ఉండేలా వ్యవసాయ శాఖ చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ని కోరారు. ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజల అభ్యున్నతి కోసం అన్ని శాఖల సమన్వయంతో చర్యలు కొనసాగించాలని కలెక్టర్‌తో పలు సూచనలు పంచుకున్నారు.

# శ్రీశైలం రజక అన్నదాన సత్రం అభివృద్ధిలో సుబ్బారావు రజక సేవలు అమోఘం

**శ్రీశైలం రజక అన్నదాన సత్రం కమిటీలో ఇద్దరికీ జిల్లా వాసులకు అవకాశం**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** శ్రీశైలంలో రజకుల కోసం ఏర్పాటుచేసిన రజక అన్నదాన



సత్రం అభివృద్ధి చేయడంలో సుబ్బారావు రజక సేవలు అమోఘమని, ఆయనను ఆదర్శంగా తీసుకుని రజకులు ముందుకు వెళ్లాలని రాష్ట్ర రజక జనసేవ సంఘం అధ్యక్షులు అక్కినపల్లి లక్ష్మయ్య కొనియాడారు. తిరుమల శ్రీవారిదర్శనం అనంతరం తిరుపతికి విచ్చేసిన శ్రీశైలం రజక అన్నదాన సత్రం చైర్మన్‌ను రజక ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంధం బాబు ఆధ్వర్యంలో తిరుపతి జిల్లాకు చెందిన రజక సంఘాల నేతలు పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా సత్కరించారు. రాష్ట్ర రజక జనసేవసంఘం అధ్యక్షులు అక్కినపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ శ్రీశైలం లాంటి పుణ్యక్షేత్రంలో రజకుల కోసం ఏర్పాటుచేసిన అన్నదాన సత్రంను సుబ్బారావు రజక ఎంతో అభివృద్ధి చేశారని, ఆయన సేవలు రాష్ట్రంలోని రజకులంతా ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సుబ్బారావు బ్యాంకు మేనేజర్‌గా పనిచేస్తూ పదవీ విరమణ అనంతరం గత 12 సంవత్సరాలుగా శ్రీశైలంలోని రజక అన్నదాన సత్రం అభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడుతున్నారని తెలిపా రు. శ్రీశైలంలో పేద రజకులు ఎవరైనా వివాహాలు చేసుకోవడానికి అవసరమైన కళ్యాణ మండపాన్ని సుబ్బారావు నిర్మించారు. రజకుల అన్నదాన సత్రం కమిటీలో అన్ని జిల్లాల నుండి రజకులకు అవకాశం కల్పించారని, వచ్చే నెలలో తిరుపతి జిల్లాకు చెందిన ఇద్దరు రజక సంఘం నేతలకు అవకాశం కల్పిస్తానని సుబ్బారావు రజక హామీ ఇచ్చారు. తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి ఎవరైనా రజకులు శ్రీశైలంకు వెళితే వారికి కావలసిన రూములు, అన్నదాన సత్రం అందుబాటులో ఉంటాయన్నారు. 100 రూములు అందుబాటులో ఉంటాయని, అక్కడ గదులను అద్దెకు తీసుకున్న రజక భక్తులకు రెండు పూటలా భోజనం ఉచితంగా వితరణ చేయబడునన్నారు. ఈ కార్యక్రమంలో రజకకార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కరాటేచంద్ర, టిడిపి తిరుపతి పార్లమెంటు కార్యదర్శి చెంబకూరు రాజయ్య, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి మునస్వామి శ్రీవెంకటేశ్వర నాటక కళాపరిషత్ మెంబర్ కొత్తపల్లి మునిరత్నం మల్లెల నాగరాజు, శంకర, అశోక్, సుధాకర్, మల్లెముగల ఉమాపతి వెంకటముని చాముండేశ్వరి పలువురు రజక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి సిద్ధార్థలో

# స్మార్ట్ ఇండియా హ్యాకథాన్




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గొల్లపల్లి సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ కార్యక్రమాన్ని మంగళవారం సెమినార్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతిరోజు విద్యార్థులు కార్యక్రమాలను ఛాలెంజింగ్‌గా తీసుకొని ముందుకు వెళ్లడం ద్వారా విద్యార్థుల్లో ప్రోత్సాహం లభిస్తుందన్నారు. తద్వారా వారిలో నూతన ఉత్తేజం కలుగుతుందన్నారు. అనంతరం ఏఐసిటిఈ వారు ఆన్లైన్ ద్వారా ప్రాబ్లం స్టేట్మెంట్స్, సాల్వింగ్, నెక్స్ట్ జనరేషన్ టెక్నాలజీని ఉపయోగపడే తగు ప్రతిభను కనబరిచిన విద్యార్థులను గుర్తించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు కళాశాల సెక్రటరీ వై ఆనంద రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, వివిధ విభాగాల విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కడ పీడీ

**సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశం**

**నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు**

**24 గంటలు రోగులకు వైద్య సేవలు అందేవిధంగా పటిష్ట చర్యలు**

సూర్య ఎఫెక్ట్

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** మండల ఆరోగ్య కేంద్రంపై సోమవారం నాడు వెలువడిన సూర్య కథనానికి స్పందించిన కుప్పం కడ పిడి వికాస్ మరమ్మత్ వెంటనే గుడుపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడి సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపించారు. కొత్తగా సిబ్బందిని నియమిస్తూ ప్రజలకు 24 గంటలు వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి విచ్చేసిన కుప్పం స్పెషల్ ఆఫీసర్ వికాస్ మరమత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నియోజకవర్గం లో ప్రజలకు అన్ని రకాల సేవలను అందించాలని ప్రజలకు ఎక్కడ కూడా వైద్యసదుపాయాలకు ఇబ్బంది కలగకుండా గ్రామస్థాయిలో కూడా వైద్యులు ప్రతి గ్రామాన్ని సందర్శించి ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని, ఆహారపు అలవాట్ల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను వివరించాలని ప్రతి ఒక్కటి వారికి చేరే విధంగా చూసుకోవలసిన బాధ్యత ప్రతిఒక్కరి పైన ఉంటుందన్నారు కాబట్టి ప్రతి ఒక్కరు శ్రద్ధగా వారి వారి పనులు చేయాలన్నారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని కాబట్టి ప్రతి ప్రభుత్వఉద్యోగి కూడా ఈ విషయా న్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు ప్రజలు అందుబాటులో ఉండి వారికి సేవలు అందించా లన్నారు. ఇకపై ఎటువంటి ఇబ్బందులురాకుండా ఆరోగ్యకేంద్రానికి అవసరమైన సిబ్బందిని సర్దుబాటు చేసి 24 గంటలు ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండేవిధంగా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన అక్కడున్న ప్రజలతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏవిధమైన వైద్యసౌకర్యాలు అందుతున్నాయని అడిగి తెలుసుకుని ఇక్కడ ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉన్న మండల ప్రజాప్రతినిధులకు వెంటనే తెలియపరిస్తే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వ సేవలను ప్రజలు ప్రతి ఒక్కరు ఉపయోగంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గుడిపల్లి మండల ప్రజాప్రతినిధులు కుప్పం మార్కెట్‌కమిటీ చైర్మన్ జి.ఏం.రాజు, మండల మాజీ అధ్యక్షులు, రాష్ట్ర వాల్మీకిసంఘ డైరెక్టర్ బాబునాయుడు, అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, హేమాంబర్ గౌడ్, డిప్యూటీ డిఎంహెచ్వో డా.గంగాదేవిలు పాల్గొన్నారు.

# కలెక్టర్ గారూ.. ఆసుపత్రులపై చర్యలు తీసుకోండి సార్...!

(మొదటిపేజీ తరువాయి)

అత్యవసర శస్త్ర చికిత్సలు చేస్తున్నాయంటే నమ్మగలరా? ఆస్పతికి ఉండాల్సిన లక్షణాలు ఒక్కటి కూడా లేనివి, నగరపాలక సంస్థ, వైద్య ఆరోగ్య శాఖ. ఫైర్ సేఫ్టీ ఇతరఅనుమతులు లేని కార్పొరేట్ ఆసుపత్రులు తిరుపతిలో ఉన్నాయనే విషయం కొంతమందికి తెలేయదు. భవనం ముందు ఆస్పత్రి బోర్డు పెట్టక విభాగాల నిపుణులైన డాక్టర్లు, సిబ్బంది. అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పుకునే తప్పుడు కార్పొరేట్ ఆస్పత్రుల్లో అవన్నీ ఉన్నాయని తనిఖీలు చేసేదెవరు. కార్పొరేట్ ఆస్పత్రికి ప్రక్కనే స్కూల్స్, సమీపంలోనే మధ్యం షాపులు, వాహనాల రణరంగధ్వనులు మధ్య ఆ కార్పొరేట్ హాస్పటల్ నిర్వహిస్తున్నా పట్టించుకునే వారు లేదు. ఉమ్మడి తిరుపతి జిల్లాలో అనేక ఆసుపత్రుల్లో సరైన పేరు గాంచిన డాక్టర్లు ఉండరు. అత్యవసరమైన వైద్యం విఫమైనా సంబంధిత విభాగం డాక్టర్లు అక్కడ ఉండరు. రోగులకు ఏదైనా రియాక్షన్ వస్తే అక్కడున్న డ్యూటీ డాక్టర్లు తమకేమీ తెలియనట్లు పైస్థాయి డాక్టర్లకి ఫోన్ చేసి ఏం ట్రీట్మెంట్ చేయమంటారు అని ఫోన్లో మాట్లాడి తర్వాత పరీక్షలు చేస్తారు, అంటే తగినైన ట్రీట్మెంట్ ఇచ్చే దానికి కూడా అక్కడ వారికి చేతకాదు, అప్పటికప్పుడు ఆయన ఇచ్చిన సూచన మరకు ప్రాథమిక వైద్యం అందిస్తారు. అంతకన్నా ముందుగా అడ్మిషన్ పేరుతో వేల రూపాయలు వసూలు చేశాక రక్త పరీక్షలు, అత్యవసర మందులు పేరుతో మరికొంత లాగేస్తారు. ఠాగూర్ సినిమాను మించిన స్క్రీన్ప్లేతో రక్తికట్టిస్తారు. డాక్టర్ వచ్చాక ముళ్లీ ఇవే పరీక్షలు, ఎక్సరేలు అల్ట్రాసౌండ్ పరీక్షలంటూ రోగి బంధువులు తమ వెంట తెచ్చుకున్న డబ్బంతా లాగేస్తారు డబ్బులు లేదంటే ఫోన్ పే గాని, గూగుల్ పే గాని, పేటియం ద్వారా డబ్బులు చెల్లించండని హుంకం జారీ చేస్తారు, జిల్లాస్థాయిలో ప్రభుత్వాసుపత్రిలో ఏం జరుగుతున్నాయి, ప్రైవేట్ ఆస్పత్రిలో ఏం జరుగుతున్నాయని విషయాలన్నీ జిల్లావైద్యాధికారులకు తెలిసినా పట్టించుకున్న పాపాన పోలేదు, చర్యలు తీసుకున్న సంఘకటనలు గానీ తిరుపతిలో గాని జిల్లా అంతటా కనబడదు.

**జిల్లా అధికారులకు స్పందనే లేదు సుమా...!** వైద్యో నారాయణో హరి అన్న మాటలకు అర్ధం లేకుండా చేస్తున్న కార్పొరేట్ హాస్పెటళ్ల ఖరీదైన వైద్యం చేస్తున్న జిల్లా వైద్యాధికారులు ఏమి పట్టించుకున్న పాపాన పోవడంలేదని ప్రజలు ఆందోళనలు చేస్తున్నారు. ఒక ఆస్పత్రి వద్ద రోగి తాలూక బంధువులు ఆందోళన చేస్తే హాస్పిటల్స్కి నష్టం కలిగిస్తే పోలీసులు కేసులు పెట్టి జైలుకు సంపిస్తారన్న పెద్ద హెచ్చరిక బోర్డులు పెట్టినప్పుడు ఈ ఆసుపత్రిలో ఇంతమంది డాక్టర్లు, ప్రముఖ వైద్య నిపుణులు ఉన్నారని చెప్పడం లేదు, జిల్లా వైద్యాధికారులు ఎందుకు బోర్డు పెట్టడంలేదని ప్రజల ప్రశ్నిస్తే సమాచారం ఉండదు. వైద్యం కోసం వచ్చిన రోగికి సరైన వైద్యం అందిందని నిర్ధారించే విధానం లేకపోవడంతో రోగులు ఎంతో మదన పడుతుంటారు. రోజురోజురోజుకు పుట్టగొడుగుళ్ళా పుట్టుకొస్తున్న భారీముడుపులు తీసుకుని హాస్పిటల్స్కు అనుమతులు ఇచ్చేస్తున్నారు. అనుమతులు నిబంధనకు వ్యతిరేకంగా ఇస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కార్పొరేట్ ఆస్పత్రులపై నిఘాకొరవడటం, ఇందులోను రాజకీయ జోక్యం పెరగడం, అధికారుల అవినీతి కలగలిపి ప్రజల ప్రాణాలకు రక్షణ కొరవాడిందన్న ఆరోపణలు ఆహా, ఓహెూ అని వినిపిస్తున్నాయి. రోగికి తగువైన వైద్యం అందలేదని ప్రాణాలు పోయాయని వారి తాలూకా బంధువులు కుటుంబ సభ్యులు ధర్నా అని కాస్త మాట జారిన వెంటనే స్పందించి డాక్టర్లు అసోసియేషన్లు దీనిపై చర్యలు తీసుకుంటాం, పోలీస్ స్టేషన్లో కేసులు పెడతాం అని రోగి యొక్క కుటుంబ సభ్యుల్ని బంధువుల్ని నానా ఇబ్బందులు పెడతారు, రోగులు ఏమైపోయినా పర్వాలేదు వారికి కావాల్సింది డబ్బులు చనిపోయిన శవాన్ని అడ్డు పెట్టుకుని లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారు.

**చనిపోయిన శవానికి కూడా లక్షల్లో బిల్లు కట్టించుకున్న సంఘటనలు ఎన్నో**

ఈ మధ్యకాలంలో చాలా ప్రైవేట్ హాస్పిటల్స్ లో, కార్పొరేట్ హాస్పిటల్లో రోగి కొనఊపిరితో ఉన్నప్పుడు హాస్పిటల్కు తీసుకెళ్లిన ఇక చనిపోతాడు అనే నిర్ణయించుకున్న తరుణంలో కూడా కుటుంబ సభ్యులకి బంధువులకి వారికి ఏదో గొప్ప వైద్యం చేసి బ్రతికిస్తామని నమ్మకాన్ని తెలుపుతూ హాస్పిటల్లో అడ్మిట్ చేసిన తర్వాత అర గంటకే చనిపోయిన శవాన్ని హాస్పిటల్లోనే ఉంచుకొని వారి నుంచి నాలుగు గంటల ఐదు గంటల శవంతో కాలయాపన చేసి ఆ రోగి యొక్క కుటుంబ సభ్యులు దగ్గర నుంచి లక్షల్లో వసూలు చేసి శవాన్ని బయటకి ఇస్తారు ఆ క్షణంలో డబ్బులు కట్టకపోతే శవాన్ని ఇవ్వడం జరగదని దభాయిస్తారు, ప్రజలు ప్రాణాల కన్నా వారికి డబ్బు పైనే కన్ను.. రోగుల ప్రాణాలకు రక్షణకు రోగుల భద్రతపై ఎవరూ హామీ ఇవ్వలేరు.. ఇప్పటికైనా కార్పొరేట్ ఆసుపత్రులు బహిరంగంగా జరుపుతున్న దోపిడీని అరికట్టలని జిల్లా కలెక్టర్ ఇకనైనా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## 19న ఐతేపల్లెలో నీ గానమే.. నా ప్రాణం

**చంద్రగిరి, మేజర్న్యూస్:** చంద్రగిరి మండలం, ఐతేపల్లెలోని జీఆర్ కే కల్యాణ మండపంలో ఈనెల 19వ తేదీన అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో నీ గానమే, నా ప్రాణం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తిరుపతి జిల్లా అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఉదయం 5గంటలకు కాషాయ ధ్వజారోహణం, 5.20 గంటలకు గోపూజ, 5.40 గంటలకు అఖండ జ్యోతి ప్రజ్వలన, 6 గంటలకు నీ గానమే, నా ప్రాణం అఖండ భజన ప్రారంభం, సాయంత్రం 6 గంటలకు అఖండ భజన కార్యక్రమం ముగింపు, 6.30 గంటలకు ఆత్మీయ సమ్మేళనం, సన్మాన కార్యక్రమం, రాత్రి 7 గంటలకు పడిపూజ, 8 గంటలకు శాంతి వచనం కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అఖండ భజనకు అయ్యప్ప భక్తులు, భజన బృందాలు, గాయకులు విచ్చేసి జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## జిల్లా కలెక్టర్ కృషి స్ఫూర్తిదాయకం: దేవర మనోహర్

**చంద్రగిరి, మేజర్న్యూస్:**



తిరుపతి జిల్లా అభివృద్ధి దిశగా కృషి చేస్తూ ప్రజల సమస్యలకు పరిష్కార మార్గాలు చూపడంలో ముందుండి పని చేస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ప్రతిష్ఠాత్మక అవార్డు అందుకోవడం జిల్లాకు స్ఫూర్తిదాయకమని చంద్రగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ దేవర మనోహర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్లో మర్యాదపూర్వకంగా కలిసి కలెక్టర్ వెంకటేశ్వర్ ను దుశాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. దేవర మనోహర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్యఘర్ పథకం కింద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత ఊరైన నారా వారిపల్లెతో పాటు ఎ.రంగం పేట, కందులవారిపల్లి, చిన్న రామాపురం గ్రామాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి, కేవలం కొద్ది కాలంలోనే 1600 ఇళ్లపై సోలార్ రూఫ్టాప్ ప్రాజెక్టులు పూర్తి చేయడం ద్వారా కలెక్టర్ వెంకటేశ్వర్ పరిపాలనా నైపుణ్యాన్ని చాటారని ఆయన పేర్కొన్నారు. అధికారులను సమర్ధవంతంగా నడిపిస్తూ, నూతన సాంకేతికతను వినియోగించి, ప్రజలతో నేరుగా మమేకమవుతూ సమస్యలను పరిష్కరించడంలో కలెక్టర్ వెంకటేశ్వర్ పాత్ర ప్రశంసనీయమని తెలిపారు. ఇక ఏళ్ల తరబడి పరిష్కారం లభించని శెట్టిపల్లి భూముల వివాదానికి శాశ్వత పరిష్కారం చూపడం, పలు అభివృద్ధి ప్రాజెక్టులను సమయానికి పూర్తి చేయించడం, గ్రామీణాభివృద్ధి పథకాలకు గణనీయమైన ప్రోత్సాహం ఇవ్వడం వంటి కార్యక్రమాలతో తిరుపతి జిల్లా పరిపాలనలో కొత్త చరిత్ర సృష్టించారని ఆయన అభిప్రాయపడ్డారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ప్రజల సమస్యలకు న్యాయం చేయడంలో ముందు వరుసలో ఉండే కలెక్టర్ వెంకటేశ్వర్ అవార్డు అందుకోవడం తిరుపతి ప్రజలకు గౌరవకారణమని ఆయన పేర్కొన్నారు.

## రాష్ట్రంలోనే తొలిసారిగా టాటాసంస్థ సహకారంతో టాటానెర్ప్ కేంద్రం ప్రారంభం

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్న్యూస్:** చిత్తూరు జిల్లాలో సంజీవిని హెల్త్ కేర్ ప్రాజెక్ట్ అమలు కోసం ప్రామాణిక



ఆపరేటింగ్ విధానం కుప్పం నియోజకవర్గంలో ప్రభుత్వం సంజీవిని ప్రాజెక్ట్ను విజయవంతంగా అమలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సంజీవిని హెల్త్కేర్ ప్రాజెక్టుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కుప్పం నియోజక వర్గంలో ప్రభుత్వం సంజీవిని హెల్త్కేర్ప్రాజెక్ట్ను విజయ వంతంగా అమలు చేశామని, దీని విజయాన్ని పరిగణనలోకి తీసుకుని, ప్రభుత్వం సంజీవినిహెల్త్కేర్ ప్రాజెక్ట్ను మొత్తం చిత్తూరు జిల్లాకు విస్తరించాలని నిర్ణయించిందన్నారు. ఈ అమలును సులభతరం చేయడానికి, విభాగం నుండి గృహ డేటా పొందబడింది. ఆరోగ్య శాఖ నుండి డేటా సేకరించబడింది. ఈ సంజీవిని హెల్త్ కేర్ ప్రాజెక్ట్ యొక్క ప్రధాన లక్ష్యం ప్రతి వ్యక్తి రికార్డులో ఇవి ఉన్నాయని నిర్ధారించుకోవడమని, చెల్లుబాటు అయ్యే పనిచేసే మొబైల్ నంబరును సంజీవిని హెల్త్ కేర్ ప్రాజెక్ట్ విజయవంతానికి ఈ రెండు అవసరమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి సచివాలయంలో కింది కార్యనిర్వాహకుల కోసం మూడు లాగిన్ ఐడిలు సృష్టించబడ్డాయని, పంచాయతీ కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంట్, సంక్షేమ సహాయకుడు, ఏఎన్ఎం, క్షేత్ర ధృవీకరణ డేటా నవీకరణను నిర్ధారించడానికి ముగ్గురు కార్య నిర్వాహకులు దగ్గరి సమన్వయంతో పని చేయాలని తెలిపారు. వైద్య అధికారులు, ఎంపిడిఓల పాత్ర క్షేత్ర ధృవీకరణ ప్రక్రియను పర్యవేక్షించడం జరుగుతుందని, అభ ఐడి వినియోగంలో ఉన్న ఫోన్ నంబరును అప్లోడ్ చేయాలన్నారు. అబా ఐడిని రూపొందించలేని కేసులకు కారణాలను సేకరించాలని తెలిపారు. అబా ఐడి ఫోన్ నంబర్ అందుబాటులోలేనిచోట సెక్రటేరియట్ సిబ్బంది నియమించబడిన పోర్టల్ ద్వారా కొత్త అబా ఐడిని సృష్టించాలని, సృష్టించిన వెంటనే సరైన అబా ఐడి యాక్టివ్ ఫోన్ నంబర్ను నమోదు చేయాలన్నారు. వ్యక్తి వలస, వ్యక్తి మరణం, ఆధార్ కార్డ్ లేకపోవడం, ఓటీపీ జనరేషన్ సమస్యలు, ఏదైనా ఇతర చెల్లుబాటు అయ్యే కారణం ఈ వివరణాత్మక మినహాయింపు నివేదికను సమీక్ష కోసం జిల్లా కలెక్టర్కు సమర్పించాలన్నారు. ఫోన్ నంబర్ తప్పనిసరిగా పనిచేసే నంబర్ అయి ఉండాలని ఫీల్డ్నిర్ధారణ ద్వారా ధృవీకరించండి, ఐదు గురు వ్యక్తుల కంటే ఎక్కువ మందికి ఒకే ఫోన్ నంబర్ను ఉపయోగించకూడదన్నారు.

గతంలో బహుళ లబ్ధి దారులకు ఒకే నంబరును పునరావృతం చేశారని, దీనిని ఖచ్చితంగా నివారించాలన్నారు. అప్లోడ్ చేసే ముందు ప్రతి రికార్డు యొక్క ఖచ్చితత్వం, ప్రామాణిక తను నిర్ధారించుకొని అప్లోడ్ చేయాలన్నారు. మొత్తం ఫీల్డ్ వెరిఫికేషన్ మరియు డేటా అప్డేషన్ నవంబర్ 20 నాటికి పూర్తిచేయాలన్నారు. ఖచ్చితమైన పద్ధతిలో పూర్తి చేయడానికి అన్ని ఫీల్డ్ ఫంక్షనరీలకు ఒక నెల సమయం ఇవ్వబడిందన్నారు. ఎంపీడీఓలు, వైద్యఅధికారులు రోజువారీగా పురోగతిని పర్యవేక్షించి వారపు వివరాలను జిల్లా కలెక్టర్కు సమర్పించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం పురోగతి డేటా నాణ్యతను అంచనా వేయడానికి క్రమం తప్పకుండా సమీక్షలను నిర్వహిస్తామన్నారు. చిత్తూరు జిల్లా అంతటా సంజీవిని హెల్త్ కేర్ ప్రాజెక్ట్ డేటాను నమోదు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్హెచ్ఓ డా.డిటి సుధారాణి, డిపిఏంఓ డా.ప్రవీణ్, చిత్తూరు, పూతలపట్టు, జీడీ నెల్లూరు నియోజకవర్గాల అధికారులు డా.అనూష, డా.గిరి, డా.హనుమంతరావు, నగరి నియోజకవర్గ అధికారి డా.నవీన్ తేజ్రాయి, పలమనేరు నియోజకవర్గ అధికారి డా.వెంకట ప్రసాద్, పుంగనూరు నియోజకవర్గ అధికారి డా.అనిల్కుమార్, ఎంపీడీఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కార్పెంటర్ మహ్మాద్ బాషాకు రూ.15వేలు సాయం

**తిరుపతి మేజర్న్యూస్:** ప్రమాదవ శాత్తు కాలు విరిగి చికిత్స పొందుతున్న కార్పెంటర్ మహ్మద్బాషాకు తిరుపతి కార్పెంటర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రూ.15 వేలు ఆర్థిక సాయం అందజేశారు. సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేవీ.రత్నం ఆచారి, ఎలిగారం కృపాచారి మాట్లాడుతూ కార్పెంట్ వృత్తి జీవనాధారంగా కుటుంబాన్ని పోషిస్తున్న కార్పెంటర్ ప్రమాదవ శాత్తు కాలు విరిగడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పెంటర్ మహ్మద్ భాషాకు తమ వంతు ఆదరణ కల్పించే లక్ష్యంగా సంఘం ద్వారా ఆర్థిక సాయం అందించామని తెలిపారు. కార్పెంటర్ల



సంక్షేమమే లక్ష్యంగా సంఘం నిరంతరం పని చేస్తుందని తెలిపారు. కార్పెంటర్ భాషాను పరామర్శించి వారికి భరోసా ఇచ్చారు. ఆర్థిక సాయం అందించిన వారిలో కార్పెంటర్స్ సంక్షేమ సంఘం కోశాధికారి జి. దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో ఎన్జీవో నేత విద్యాసాగర్



శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఏపీ ఎన్ జిఒ అధ్యక్షులు ఏ. విద్యాసాగర్ మంగళవారం కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి అధ్యక్షులు చెంచురత్నం యాదవ్, సెక్రటరీ బాలచంద్రయ్య, చిత్తూరు జిల్లా అధ్యక్షులు రాఘవులు సెక్రటరీ రమేష్, తిరుపతి జిల్లా అడ హక్ ఛైర్మన్ సురేష్ బాబు, ట్రెజరర్ లలిత్ కుమార్, సంఘ వైస్ చైర్మన్ భాస్కర్, సంఘ సభ్యులు చంద్రకాంత్ గ,ణేషు పాల్గొని దర్శనం ఏర్పాట్లు చేయడం జరిగింది. దర్శనం ఏర్పాట్లను ఆలయ సూపరిడెంట్ నాగభూషణం యాదవ్ మరి ఏ ఈ ఓ దగ్గరుండి ఏర్పాటు చేయడం జరిగింది.

## ఇద్దరు పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు

తడ, మేజర్‌న్యూస్: మండలంలో విధుల్లో అలసత్వం వహించిన పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో శేఖర్ నాయక్ షోకాజు నోటీసులు జారీ చేశారు ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు గ్రామాల్లో నిర్వహించాల్సిన పనులు సర్వేల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ తడ మండలంలోని గ్రద్ద గుంట, వేనాడు పంచాయతీ కార్యదర్శులు రావి చైతన్య, సురేష్ బాబు లపై ఫిర్యాదు అందాయి దీంతో తడ ఎంపీడీవో శేఖర్ నాయక్ వారి ఇరువురికి షోకాజు నోటీసులు జారీ చేశారు.

## భూమిరెడ్డిపల్లె హంద్రీ నీవా కాలువ జలహారతి



యాదమరి, మేజర్‌న్యూస్: మండలంలోని కాశిరాళ్ళ దగ్గర భూమిరెడ్డిపల్లె వెళ్ళి మార్గంలో ఉదయం హంద్రీ నీవా నది ప్రవాహం నకు కె.గొల్లపల్లె హైస్కూల్ ప్లస్ ప్రధానోపాధ్యాయురాలు ఎ.పి.లలిత మరియు ఉపాధ్యాయబృందం జల హారతి ఇచ్చి మండలంలోని ప్రజలు అందరు సుఖ సంతోషాలతో రైతులు సస్యశ్యామలం గా పంటలు పండించుకోనే అవకాశం ఇవ్వాలి అని గంగా దేవిని ప్రార్థించడం జరిగింది. ఈకార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, కనకాచారి, మదన్ మోహన్ రెడ్డి, మధుసూదన్, చిట్టిబాబు, అరుణ, కె. భారతి, మంజుల, షర్మిల పాల్గొన్నారు.

## కార్యదర్శులకు, సర్పంచులకు శిక్షణ తరగతులు

తడ, మేజర్ న్యూస్ : తడ మండలంలోని ఎంపీడీవో కార్యాలయం నందు మంగళవారం తడ మండలంలోని కార్యదర్శులకు, సర్పంచులకు ఎంపీడీవో శేఖర్ నాయక్ ఆధ్వర్యంలో ఆర్ జి ఎస్ ఏ సంవత్సర ప్లాన్ 2025-2026 ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. తడ మండలం లోని అన్ని పంచాయతీలలో త్రాగునీరు సమస్యలు, క్లోరినేషన్, విద్యుత్ దీపాలు, ప్లాస్టిక్ రహిత గ్రామాలుగ చేయాలని, గ్రామంలోని ప్రతి పౌరుడు వద్ద ఇంటి పన్ను కట్టించుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని, రెండు రోజులు జరిగే ఈ శిక్షణ తరగతులకు తడ మండలంలోని అందరు కార్యదర్శులు, సర్పంచులు పాల్గొనాలని ఎంపీడీవో శేఖర్ నాయక్ కోరారు.



## ఇంటర్ కాలేజియేట్ పోటీలు ప్రారంభం



తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: ఎస్వీయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో 2025-28 విద్యా సంవత్సరానికి సంబంధించి వర్సిటీ ఇంటర్ కాలేజియేట్ ఉమెన్ గేమ్స్ పోటీలు మంగళవారం ఘనంగా . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీసీ నర్సింగరావు హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. వర్సిటీలో ప్రారంభమైన ఈ టోర్నమెంటుకు వర్సిటీ పరిధిలోని 30కళాశాల నుంచి సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుధారాణి, ఫిజికల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం శివశంకర్ రెడ్డి, క్రీడాకారులు, కోచ్లు పాల్గొన్నారు.

## మామిడి రైతులకు మద్దతు ధర విడుదల

పుంగనూరు, మేజర్‌న్యూస్: మామిడి రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కిలోకి నాలుగు రూపాయలను విడుదల చేసినట్లు ఉద్యానవన శాఖ అధికారి వరప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.పుంగనూరు మండలంలోని మొత్తం 24 మంది రైతులకు , 274.69 మెట్రిక్ టన్నులకు గాను 10.988 లక్షల రూపాయల సబ్సిడీ విడుదల చేయడం జరిగిందని, రైతులఆధార్ కు లింకు అయిన బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరిగిందని పేర్కొన్నారు.

## రెయిన్‌బో స్కూల్‌లో "స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్"

రేణిగుంట, మేజర్ న్యూస్: రేణిగుంట రెయిన్‌బో స్కూల్‌లో "స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్"కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం నాలుగు ఐదోవ తరగతి విద్యార్థుల ద్వారా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను, ప్రాజెక్టులను కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రుల ముందు ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమం అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ పిల్లలు ఇంత ధైర్యంగా, స్పష్టంగా మాట్లాడడాన్ని చూసి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి .అతావుల్లా ఖాన్ మాట్లాడుతూ పిల్లలకి విద్యతోపాటు వారి ప్రతిభను వెలికి తీయడమే కాకుండా వారి భావ వ్యక్తీకరణ నైపుణ్యాన్ని పెంచుతూ భవిష్యత్తు కోసం సంసిద్ధం చేస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాధ్యాయుల కృషిని, విద్యార్థుల ప్రతిభను , తల్లిదండ్రుల సహకారాన్ని అభినందించారు.



# విచ్చలవిడిగా పీజీ వసతి గృహాలు ఏర్పాటు : విద్యార్థుల నుంచి అధిక మొత్తంలో దోపిడీ

- విద్యార్థుల నుంచి అధిక మొత్తంలో దోపిడీ
- పీజీ వసతి గృహాలలో కనీస సౌకర్యాలు లేవు
- నాణ్యమైన భోజనం పరిశుభ్రత పూర్తి లోపం
- నగరంలోని పిజి వసతి గృహాలపై చర్యలు తీసుకోవాలని
- నగరపాలక సంస్థ కమిషనర్ కు ఏపీ స్టూడెంట్స్ జెఎసి వినతి



తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: నగర పరిధిలోని ప్రైవేట్ పీజీ వసతి గృహాలు విచ్చలవిడిగా ఏర్పాటు చేశారని, అందులో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా నిలుస్తున్నాయని జెఎసి రాష్ట్ర అధ్యక్షులు హేమాద్రి యాదవ్ అన్నారు. నగరంలోని పీజీ హాస్టల్స్ తనిఖీ చేసి వాటిని గుర్తించి వాటిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నేతలు మంగళవారం నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్యను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ప్రైవేట్ పీజీ హాస్టల్స్ విద్యార్థుల దగ్గర నెలకు వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ వారికి కనీసం మౌలిక వసతులు కల్పించడంలో యాజమాన్యాలు విఫలమవుతున్నాయని మండిపడుతున్నారు. హాస్టల్లో వంటగదులు చాలా అపరిశుభ్రంగా ఉన్నా పట్టించుకోలేదని తెలిపారు. నగరంలో అనుమతులు లేకుండా విచ్చలవిడిగా ప్రైవేట్ పీజీ హాస్టల్స్ వెలిశాయన్నారు. హాస్టల్లో విద్యార్థులు లిక్కర్ (మత్తు పానియాలు) తీసుకువెళ్లి సేవించడం మొన్నటికి మొన్న విద్యార్థి హాస్టల్లో మద్యం తాగి అదే బిల్డింగ్ పైనుంచి ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్ హాస్టల్స్ యాజమాన్యాలు భద్రత ప్రమాణాలు పాటించాలని లేకపోతే బార్లు లాగా మారే ప్రమాదం ఉంది కాబట్టి హాస్టల్స్ లలో కఠిన చర్యలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా అధికారులు తనిఖీలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ దళిత సేన నేతలు సుధాకర్, యుగంధర్, జెడి ప్రసాద్ రాయలసీమ స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు జ్యోతి కుమార్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు తిరుమలేష్, గిరిజన జన సమాజ్ మహేంద్ర నాయక్ పాల్గొన్నారు.

## నీవా వరద బాధితులకు అండగా తెదేపా నాయకులు



చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్: వరుసగా కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో చిత్తూరు నీవా నది వరద బాధితులకు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అండగా నిలుస్తున్నారు. ఎమ్మెల్యే పిలుపుతో గత ఐదు రోజులుగా ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది, నగర తెదేపా నాయకులు నీవా నది పరివాహక ప్రాంత ప్రజలకు ఆపన్నహస్తం అందిస్తూ అన్నివేళలా అండగా నిలుస్తున్నారు. నదిలో నీటిమట్టం పెరిగినప్పుడు స్థానికులను అప్రమత్తం చేస్తూ.. యంత్రాల సాయంతో ఎప్పటికప్పుడు అడ్డంకులు తొలగిస్తూ ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు. మంగళవారం ఉదయం ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తండ్రి, జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు వీరభద్ర కాలనీలో పర్యటించి స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానికులకు అల్పాహారం అందించారు.ఈ కార్యక్రమంలో నగర తెదేపా మహిళా అధ్యక్షులు నళిని, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనురాధ, సబిత, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ల రిలే నిరాహార దీక్షలకు పిహెచ్‌సి స్టాఫ్ మద్దతు



యాదమరి, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ పిహెచ్‌సి డాక్టర్స్ అసోసియేషన్ గత 15 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్స్ సాధనకై వారు డీఎంహెచ్‌ఓ కార్యాలయం ఎదుట మంగళవారం చలో విజయవాడ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వారి పదోన్నతి ఆలస్యం కావడం అదేవిధంగా పి హెచ్ సి డాక్టర్లకు పోస్ట్ గ్రాడ్యువేషన్ చెయడానికి గతంలో 30 శాతం ఉంటే దాన్ని 20 శాతానికి తగ్గించడం లాంటి ప్రధాన డిమాండ్స్‌కి మద్దతుగా మంగళవారం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట సిబ్బంది అందరూ నల్ల బ్యాడ్జ్ లు ధరించి డాక్టర్ ల సమ్మెకు మద్దతుగా ప్రకటించారు. ఈ కార్యక్రమం శ్రీనివాస్ మూర్తి, కమ్యూనిటీ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ ఆధ్వర్యంలో జరిగింది. లక్ష్మీపతి, సెల్వరాని హెల్త్ సూపర్ వైజార్లు, ప్రభావతి, స్టాఫ్ నర్స్, భాను ప్రియా, విష్ణు ప్రియా, దివ్య, సౌందర్య, ఢిలషాద్, సుష్మిత, దుర్గా ప్రసన్న మొదలగు ఎంఎల్‌హెచ్‌పిలు, శైలజ, సరిత, కళ్యాణి, జ్యోతి, సరస్వతి మో. ఏఎన్ఎంలు, పీతంబారి, ల్యాబ్ టెక్నీషియన్, భాస్కర్, సీనియర్ అసిస్టెంట్, పిహెచ్‌సి సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆక్రమిత స్థలంలో హెచ్చరిక బోర్డు



పెళ్లకూరు, మేజర్‌న్యూస్: మండలంలోని జీలపాటూరు గ్రామ పంచాయతీ రెవిన్యూ లోని సర్వే నెంబర్ 42 లో 50 సెంట్ల చెరువు పోరంబోకు భూమిని అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆక్రమించుకొని చదును చేసి సాగు చేస్తున్న తరుణంలో గ్రామస్తులు ఫిర్యాదు మేరకు తహసీల్దార్ సి. హెచ్ హరికృష్ణ విచారణ చేపట్టి చెరువు పోరంబోకు భూమిలో హెచ్చరిక బోర్డులను తహసీల్దార్ ఆదేశాలు మేరకు మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ సంతోషి బాయి ఏర్పాటు చేశారు.ఎవరైన ఈ ప్రభుత్వ భూమి ఆక్రమణ చేపడితే ఐతే చట్ట పరమైన చర్యలు తీసుకోబడయూతని వారు హెచ్చరించారు.వారి వెంట సచివాలయం సెక్రటరీ శాంతి తదితరులు ఉన్నారు.

## కమిషన్‌ను సత్కరించిన టీడీపీ నాయకులు



కుప్పం, మేజర్‌న్యూస్: కుప్పం మున్సిపాలిటీని స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కమిషనర్ కృషి అభినందనీయమని అభినందిస్తూ ప్రజలు, నాయకులు వెల్లువలా వచ్చి సత్కరిస్తూ అభినందిస్తున్నారు. స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ మున్సిపాలిటీగా అవార్డును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా అందుకున్న కుప్పం మున్సిపల్ కమిషన్ శ్రీనివాసరావును, మున్సిపల్ చైర్మన్ వి సెల్వరాజ్ లను కుప్పం తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు.కుప్పం మున్సిపాలిటీని స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కమిషనర్, చైర్మన్ ఎంతగానో కృషి చేస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పం మున్సిపల్ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, క్లస్టర్ ఇంచార్జ్ ఎస్.సోమశేఖర్, కౌన్సిలర్‌లు దాము,గణపతి, సురేష్, హంసా సోమశేఖర్, వేలు, అరవింద, రాష్ట్ర వన్యకుల క్షత్రియ డైరెక్టర్ వేణు, రెస్కో డైరెక్టర్ శివ, ఆర్ముగం, టీడీపీ నాయకులు నాగభూషణం, చాంద్ ప్రిన్స్,దయాకర్ ,దేవ ,లోకనాథ్ ,హరి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీజ పాల మిత్రులకు మిక్సీల పంపిణీ



గుడిపాల, మేజర్‌న్యూస్: శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పాలమిత్రులకు మిక్సీల పంపిణీ కార్యక్రమం బొమ్మసముద్రం అక్టోబర్-14-2025 గుడిపాల మండల ప్రాంతంలో శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బొమ్మసముద్రం పరిధిలోని 24 మంది పాలమిత్రులకు దీపావళి కానుకగా మిక్సీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆఫీసర్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ తమ పాలమిత్రుల సంక్షేమం కోసం ప్రత్యేక బహుమతులను ప్రతి సంవత్సరం అందజేస్తుందని,ఈ సంవత్సరం కూడా మిక్సీని అందజేయడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలమిత్రులతో పాటు సూపర్వైజర్లు రమేష్, నియాజ్, పాలమిత్రాలు పాల్గొన్నారు.

## ముగిసిన చేపల చెరువు వేలం



పెళ్లకూరు, మేజర్ న్యూస్: మండలంలోని బంగారమ్మ పేట గ్రామ పంచాయతీ సర్వే నంబరు 34 లో ఉన్న 127 ఎకరాల విస్తీర్ణంలోని చెరువులో ఒక సంవత్సరం పాటు చేపలు వేసి పెంచి పట్టుకోవడానికి మంగళవారం గ్రామ సచివాలయంలో స్థానిక సర్పంచ్ దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. మొత్తం ఐదుగురు పాటలో పాల్గొనగా ఇతర ప్రాంతానికి చెందిన పమిడి వెంకటేశ్వర్లు రూ. 88 వేలకు పాట దక్కించుకున్నాడు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రణయ్ రాయ్,నీటి సంఘం అధ్యక్షులు ముమ్మడి బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక అవగాహన సదస్సు



**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఎస్‌విసిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎంఎస్ఎం ఈ- సిబిటిడి - హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఇంటర్ ప్రైమర్ షిప్ అవేర్నెస్ ప్రోగ్రాం( పారిశ్రామిక అవగాహన సదస్సు వి. ధనంజయ మాస్టర్ ట్రైనర్- ఐఎల్‌వో ద్వారా ఎంఎస్ఎం ఈ స్కూటర్ స్టాండ్ ఇండియా- స్టార్ టాప్ ఇం డియా మీద విద్యార్థులకు అవగాహన కల్పించడమే కాకుండా వ్యాపార మెలుకువలు వాటి మీద తీసుకోవలసిన జాగ్రత్తలు విద్యార్థులు భవిష్యత్తులో ఏ విధంగా వ్యాపారం మొదలు పెట్టాలని చక్కటి ఉదాహరణలతో విద్యార్థులకు తెలియజేయడమే కాకుండా ఎంఎస్ఎంఈ వారు క్యూఆర్ కోడ్ ద్వారా సర్టిఫికెట్ గ్రాంటెడ్ చేసి 60 మంది విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముప్పాళ్ల పుట్టిన రోజు సంబరాలు

- మహిళలకు చీరలు పంపిణీ, అన్నదానం

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్ :** సూళ్లూరుపేట లో మాజీ చెంగాళమ్మ ఆలయం చైర్మన్ ముప్పాళ్ల వెంకటేశ్వర్ల రెడ్డి పుట్టిన రోజు సంబరాలు ఘనంగా జరుపుకున్నారు, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆకుతోట రమేష్ ఆధ్వర్యం లో తెలుగుదేశం పార్టీ నేతలు ,కార్యకర్తలు ,అభిమానులు అంతాకలిసి సేవ కార్యక్రమాలు నిర్వహించారు, ఈ సందర్భముగా ముందుగా సూళ్లూరు నాగరాజపురం లోని ఎస్ టి కాలనీ లో మహిళలకు చీరలు పంపిణీ చేశారు, టిడిపి అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పిట్ల సుబ్రహ్మణ్యం చేతులు మీదుగా చీరలు పంపిణీ జరిగింది, అనంతరం బస్టాండ్ సెంటర్లో కూడా ఆకుతోట రమేష్ ,తిరుమూరు సుధాకర్ రెడ్డి చేతులు మీదుగా అన్నదానం చేశారు ,ఈ కార్యక్రమాలలో కొమరంజేరి శ్రీధర్,కట్టబోయిన వెంకటేష్ యాదవ్, ఆలీబాయి,కొండల్ రావు తో పాటు కౌన్సిలర్ చెంగమ్మ,వెంకటస్వామి గౌతమ్,గోపి,ప్రసాద్ శెట్టి ,గిరి చంద్ర ,సుధా,మోదుగుల కృష్ణ, మునిరాజా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కోసం గూగుల్ ఎల్ఈడీ టీవీ వితరణ



**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** విద్యార్థుల కోసం జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడు పురస్కారం అందుకున్న ఎల్లలచెరువు ఇర్ఫాన్ అలీ గూగుల్ ఎల్ఈడీ టీవీ వితరణ గా అందజేశారు. విద్యార్థులలో చదువు పట్ల ఆసక్తి పెరిగేలా, అలాగే విద్యార్థులలో సృజనాత్మకత పెరిగేలా, అలాగే ఆలోచన శక్తి పెంపొందించే విధంగా తన సొంత నిధులతో రూ.20 వేలు విలువ చేసే గూగుల్ ఎల్ఈడీ టీవీ ను అందించారు. ఈ ఎల్ఈడీ టీవీ ను జిల్లా ఉప విద్యాశాఖ అధికారి ఇంద్రాణి, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు చేతుల మీదుగా పాఠశాల విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఆయన దాతృత్వానికి డీవైఈవో ఇందిరా, మండల విద్యా శాఖ అధికారి శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు గంగాధరయ్య, మహమ్మదలీ ఉపాధ్యాయులు, అక్బర్ బాషా, శ్రీనివాసులు, రసూల్, అబ్దుల్ రెహమాన్, ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయులు రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టౌన్ బ్యాంక్ చైర్మన్ ఖాదర్ బాషా, సభ్యులకు సన్మానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి కో ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ చైర్మన్, సభ్యులను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలతో శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానం చేశారు. శ్రీకాళహస్తి పట్టణం టౌన్ బ్యాంక్ చైర్మన్ గా ఖాదర్ భాషా కు, డైరెక్టర్లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో దొరబాబు అర్ముగం గోవర్ధన్ రాంబాబు, అనిల్ కుమార్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు విజయకుమార్, కంట రమేష్ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గంగలపూడి హరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు బ్యాంకులను జాతీయకరణ చేయాలి

- బ్యాంకు ఉద్యోగుల కోఆర్డినేషన్ కమిటీ ప్రధాన కార్యదర్శి ధన్వంత్ కుమార్..



**తిరుపతి, మేజర్‌న్యూస్:** దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రైవేటు బ్యాంకు లన్నిటిని జాతీయకరణ చేయాలని తిరుపతి బ్యాంకు ఉద్యోగుల కోఆర్డినేషన్ కమిటీ ప్రధాన కార్యదర్శి ధన్వంత్ కుమార్ తెలిపారు. బుధవారం కరూర్ వైశ్య బ్యాంకు బ్రాంచ్ ముందు ఏఐబిఈఏ పిలుపు మేరకు ధన్వంత్‌కుమార్ ఆధ్వర్యంలో నగరంలోని బ్యాంకు ఉద్యోగులందరూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రైవేట్ బ్యాంకులలో పని చేస్తున్న ఉద్యోగుల డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. క్లారికల్, సబ్ స్టాఫ్ ఉద్యోగులను వెంటనే నియమించాలని కోరారు. సి ఎస్ బి బ్యాంకులో సత్వర వేతన సవరణ చేపట్టాలని, ప్రైవేట్ బ్యాంకు పెన్షనర్లకు ఎక్స్‌గ్రేషియా చెల్లింపులు ఇవ్వాలని కోరారు. ప్రైవేటు బ్యాంకుల పెన్షన్ నిధిపై సిబిడిటీ మినహాయింపు చేయాలని కోరారు. తమ డిమాండ్లను వెంటనే కేంద్ర ప్రభుత్వం పరిష్కరించకపోతే సమ్మె బాట పడతామని ధన్వంత్ కుమార్ హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగుల కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు జనార్దన్, యగ్నేష్ బాబు, కేశవరెడ్డి, జాహ్నవి రేష్మ సుమలత, నిర్మల దేవి, పవన్ కుమార్, వెంకటలక్ష్మి, మహేష్, లక్ష్మీపతి, శంకర్రావు నటరాజ పలువురు బ్యాంక్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## వైయస్సార్ ప్రభుత్వంలోనే కల్తీ మద్యం జరిగింది : విప్ థామస్



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలోనే మద్యం కుంభకోణం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం థామస్ అన్నారు. మంగళవారం మండలం ఎక్సైజ్ కార్యాలయం వద్ద ప్రభుత్వ విప్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ పాలనలో మద్యం కుంభకోణం జరిగిందని దాదాపు 3500 కోట్లు రూపాయలు అవినీతి జరిగిందన్నారు. తన గురించి, కల్తీ లిక్కర్ పై మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి నియోజకవర్గ ఇన్చార్జి కృపా లక్ష్మీ మాట్లాడడం గంగాధర నెల్లూరు నియోజకవర్గ ప్రజలు జీర్ణించుకోలేరు. మీరు చేసిన కల్తీ సారా అరాచకాలు దౌర్జన్యాలు దోపిడీలు మర్చిపోయారా, పోలీసులను పెట్టుకొని ఎర్రచందనం అక్రమ రవాణా చేయలేదా.. గ్రావెల్ ఇసుక అన్ని దందలు నడిచింది మీరే రూ.3500 కోట్లు లిక్కర్ స్కామ్ చేసింది నారాయణస్వామి అండ్ టీం సిట్ అధికారులు మీ ఇంటికి వస్తే నీ మేకప్ కరిగి పోలేదా సిట్ అధికారులు కాళ్లు పైన సాష్టాంగా పడిపోలేదా. నువ్వు వేసుకున్న బంగారు నగలు.. బంగారు చైన్ కాలు గొలుసులు అంతా లిక్కర్ స్కామ్ లో వచ్చిన కమిషన్ కాదా.. అది కాదు అని దమ్ముంటే కాణిపాకంలో సత్యం చేసేయ్ అప్పుడు నియోజకవర్గంలో నువ్వు ఏ బ్యానర్ అయినా వేసుకొని తిరగొచ్చు, లిక్కర్ స్కామ్‌లో వచ్చిన డబ్బులతో ప్రతి రెండు రోజులకు ఒకసారి తమిళనాడులోని పల్లిపట్టు సుమంగళి బంగారు అంగడిలో బంగారు నగలు డైమండ్.. బంగారు బిస్కెట్స్ కొనింది వాస్తవం కదా అని విప్ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగంధర్, బిజెపి నాయకులు రాజేంద్ర, సుబ్రహ్మణ్యం స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు రాజశేఖర్, ఆరు మండలాలకు చెందిన పార్టీ అధ్యక్షులు చంగల్రావ్ యాదవ్, లోకనాథ్ రెడ్డి, స్వామి దాసు, పొల్యూషన్ బోర్డ్ డైరెక్టర్ నాగేశ్వరరాజు, పాలసముద్రం మాజీ ఎంపీపీ ఇందిరా, సింగిల్ విండో అధ్యక్షులు మాదిరాజు జనార్దన్ రాజు, వారి తనయుడు మాదిరాజు మురళీకృష్ణ రాజు, కృష్ణాపురం జలాశయం అధ్యక్షులు అన్నామలై, సురేష్ రాజు, రాజేందర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, బీసీ సెల్ నాయకుడు రవి యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్, సందాని, యాకూబ్, మాజీ డి ఎల్ డి ఏ చైర్మన్ అక్కల తిరుమలనాద్, రుద్రప్ప నాయుడు, సుబ్రమణ్య స్వామి ఆలయ కమిటీ సభ్యులు రాధాకృష్ణ యాదవ్, వెంకట ముని, సోమశేఖర్, చంగల్ రాయలు, రాజా, ఎక్సైజ్ సీఐ శిరీష దేవి,ఎస్ఐ రమేష్ నాయక్, గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన ఉపాధ్యాయులు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** డీఎస్సీ 2025 ద్వారా ఉద్యోగాలు సాధించి నగరపాలక సంస్థ, ప్రభుత్వ పాఠశాలలో నూతన ఉపాధ్యాయులు మంగళవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా విధుల్లోకి చేరిన ఉపాధ్యాయులకు యూటీఎఫ్ నాయకులు, నగరపాలక సంస్థ అధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సర్వీసు రిజిస్టర్లను, సేవా పుస్తకాలను అందజేశారు. నూతన ఉపాధ్యాయుల చేరికతో ప్రభుత్వ పాఠశాలలు మరింత పురోభివృద్ధి చెందుతాయని యూటీఫ్ నాయకులు, అధికారులు ఆకాంక్షించి నూతన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు పండిట్ జవహర్లాల్ నెహ్రూ ఉన్నత పాఠశాలలో నూతన ఉపాధ్యాయులకు అధికారులు, యూటీఎఫ్ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బండి మధు సూదన్రెడ్డి, ప్రధానోపాధ్యాయులు పరంజ్యోతి, నగరపాలక అధ్యక్షులు వై హేమాద్రి, ప్రధాన కార్యదర్శి ఎస్ ఖాదర్బాషా, కోశాధికారి ప్రభుకుమార్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎన్ మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు వరలక్ష్మీ, సుధ, ఢిల్లీ ప్రసాద్, మహాలక్ష్మీ, పెద్ద రెడ్డెప్ప, నూతన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని పంజాణి సత్రం ప్రాథమిక పాఠశాల మధ్యాహ్న భోజన పథకం అమలును ఎంపీడీవో బాలాజీ మంగళవారం మధ్యాహ్నం పరిశీలించారు. 38 మంది విద్యార్థులకు గాను 29 మంది హాజరయ్యారని, మధ్యాహ్న భోజనం నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసు కున్నట్లు ఆయన తెలిపారు. వర్షాలకు వర్షం నీరులో పాఠశాలలోని పాఠశాలలోని లోతట్టు ప్రాంతంలోకి రావడం గురించి, పాఠశాల ఆవరణలో చేపట్టవలసిన పారిశుద్ధ్య నిర్వహణ గురించి పంచాయతీ కార్యదర్శి లతకు ఆదేశాలు జారీ చేశారు.

## తగ్గిన జిఎస్టి పై అవగాహన ర్యాలీ

**నగరి మేజర్ న్యూస్:** నగరి మునిసిపల్ కేంద్రం ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జిఎస్టి2.0 అనగా సూపర్ సేవింగ్స్, మీద అవగాహన కలిగించే కార్యక్రమంలో భాగంగా నగరి పురపాలక సంఘ కమిషనర్ కె.వి.క్రిష్ణ రెడ్డి , డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ , జిఎస్టి పూర్ణం ఆధ్వర్యంలో పురపాలక సంఘ పరిధి యందు వుండు భవన నిర్మాణ వస్తువులు అమ్మే షాపుల యందు, క్రొత్తగా నిర్మాణం చేపడుతున్న భవనం నందు , సిమెంట్ ద్వారా తయరు చేసే ఇటుక బట్టి యందు తగ్గిన జిఎస్టి మీద అవగాహన కార్యక్రమము చేపట్టడం జరిగినది. సదరు కార్యక్రమం నందు పూర్ణం మాట్లడుతూ తగ్గిన జిఎస్టి యొక్క ప్రతిఫలాలను ప్రజలకు కచ్చితముగా అందజేయలన్నారు. ఈ కార్యక్రమంలో నగరి మండల యం.పి.డి.ఓ. కె.వాణి పురపాలక సంఘ సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ క్రికెట్ బృందంకు కలెక్టర్ అభినందనలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్ -2025 టోర్నీ ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టును జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ అభినందించారు. ఈనెల 5, 6, 7, 8 తేదీల లో అనంతపురం వేదికగా ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ (జేశాప్)ఆధ్వర్యంలో జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్ -2025 టోర్నీ మెంట్ నిర్వహించారు. ఇందులో ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టు ఛాంపియన్ గా నిలవడంతో మంగళవారం జట్టు సభ్యులు జిల్లా కలెక్టర్ ను కర్నూతో కలిశారు. ఈ సందర్భంగా జిల్లా జట్టు సభ్యులను ఆయన అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా జట్టు రాష్ట్ర స్థాయిలో జరిగిన క్రికెట్ పోటీల్లో ఛాంపియన్స్ గా నిలవడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, జట్టు సభ్యులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఇందులో జేశాప్ జిల్లా అధ్యక్షులు విజయ యాదవ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కోశాధికారి నరేష్ రెడ్డి, కెప్టెన్ పులుగూరు శ్రీనివాసులు, క్రీడాకారులు కామేశ్వరయ్య, చిన్నబాబు, వెంకటేష్, మనోహర్, జగదీష్, సుబ్రహ్మణ్యం, సురేష్, ప్రతాప్, నరేష్, మదిఅలగన్, మునిశేఖర్, సతీష్, శ్రీనివాసులు, సాయి ఉన్నారు.

## బ్రేక్ డాన్స్ కళాకారులకు ఆర్థిక సాయం



**కుప్పం, మేజర్ న్యూస్:** పట్టణంలోని 7వ వార్డు వడ్డేపల్లి ప్రాంతానికి చెందిన యువత బ్రేక్ డాన్స్ కళలో రాణిస్తూ ఇప్పటికే పలు ప్రదర్శనల ద్వారా స్థానికంగా మంచి గుర్తింపు పొందుతున్నారు. యువతలో ఉన్న ప్రతిభను గుర్తించిన టిడిపి నాయకులు, 11వ క్లస్టర్ ఇన్చార్జి కన్నన్ వారిని వ్యక్తిగతంగా కలుసుకుని ప్రోత్సాహకంగా ఐదు వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా కన్నన్ మాట్లాడుతూ యువత తమ ప్రతిభను సానుకూల దిశలో వినియోగించుకుని, కుప్పం పేరు మరింత ఎత్తుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. బ్రేక్ డాన్స్ లాంటి ఆధునిక కళారూపాల్లో యువత పాల్గొనడం ఆనందకరమని, భవిష్యత్తులో ఇలాంటి ప్రతిభావంతులైన కళాకారులకు మరింత సహకారం అందిస్తామని తెలిపారు. స్థానికులు యువ కళాకారులను అభినందిస్తూ, యువతకు ఇలాంటి ప్రోత్సాహం అందించడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

## కళ్యాణ వీరభద్ర స్వామి ఆలయంలో అన్నదానం



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు రాజా వీధిలో ఉన్న కళ్యాణ వీరభద్ర స్వామి దేవస్థానంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం మధ్యాహ్నం నిర్వాహకులు మునిమోహన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. దాతలుగా సుంకర ఆదినారాయణ-సుజాత, సాయిఅన్వేష్-శ్రావణి, సాయిఆద్య, కుమార్తెలు వైష్ణవి, లహరి కుటుంబ సభ్యుల వ్యవహరించారు. అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీవారి మెట్టు మార్గంలో భారీ కొండచిలువ కలకలం

## అటవీ ప్రాంతంలో సురక్షితంగా విడుదల

**చంద్రగిరి మేజర్‌న్యూస్:** నిరంతరం తిరుమల కు వేలాది మంది వెళ్లే శ్రీవారి మెట్టు నడక మార్గంలో మంగళవారం ఉదయం భారీ కొండచిలువ కలకలం సృష్టించింది. ఉదయం సుమారు 9 గంటల సమయంలో, నడక మార్గం సమీపంలోని చెత్తకుప్పలో ఓ భారీ కొండచిలువ నక్కి ఉండటాన్ని టీటీడీ శానిటేషన్ సిబ్బంది గుర్తించారు. కొండచిలువను చూసి వెంటనే అప్రమత్తమైన శానిటేషన్ సిబ్బంది విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. టీటీడీ అధికారులు ఈ విషయంపై తక్షణమే స్పందించి, టీటీడీ ఫారెస్ట్ (అటవీ) అధికారులను అప్రమత్తం చేశారు.అటవీ శాఖ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. భారీ కొండచిలువను చాకచక్యంగా సురక్షితంగా పట్టుకున్నారు. ఎటువంటి ప్రమాదం జరగకుండా, ఆ కొండచిలువను అటవీ ప్రాంతంలో సురక్షితంగా విడిచిపెట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనతో భక్తులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.



# పిడుగుపాటుకు 30 మేకలు మృత్యువాత...రూ.3లక్షల నష్టం

## మృతి చెందిన మేకలు వద్ద రోదిస్తున్న తురక శ్రీనివాసులు

**ఓజిలి,మేజర్ న్యూస్:** పిడుగుపాటుకు30 మేకలు మృత్యువాత పడ్డాయి. ఈ ఘటన ఓజిలి మండలంలోని భవనగిరి పాలెం గ్రామంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. ఓజిలి మండల భవనగిరి పాలెం గ్రామానికి చెందిన తురక శ్రీనివాసులు 70 మేకలు ఉన్నాయి. వాటిని మేతకు తీసుకెళ్లి సాయంత్రం సమీప పొలం సమీపంలో మేతమేస్తుండగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవగా, మేకల మంద సమీపంలో పిడుగు పడింది. పిడుగు పడిన చోటుకు సమీపంలో ఉన్న 30 మేకలు మృతి చెందాయి. మేకల పెంపకదారుడు తురక శ్రీనివాసులు ఉదయం చూసేసరికి 30 మేకలు చనిపోయి ఉండడంతో బోరుమన్నాడు. వీటి విలువ రూ.3లక్షలు ఉంటుందని అంచనా. విషయం తెలుసుకున్న స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండూరు శంకర్ రాజు, వీఆర్ శంకరయ్య సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. మేకలపెంపకమే జీవనాధారంగా బతుకుతున్న తనను ప్రభుత్వం ఆదుకోవాలని జీవనాధారమైన మేకలు కోల్పోయామని, తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు తురక శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండూరు శంకర్ రాజు, గ్రామస్తులు కోరుతున్నారు.





# నేటి నుండి 24 వరకు టిటిడి విశ్రాంత ఉద్యోగులకు శ్రీవారి లడ్డూ, వడ పంపిణీ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల అనంతరం టిటిడి విశ్రాంత ఉద్యోగులకు, కుటుంబ పింఛన్‌దార్లకు అందించే శ్రీవారి లడ్డూ, వడ ప్రసాదాన్ని అక్టోబర్ 15 నుండి 24వ తేదీ వరకు అందించనున్నారు. తిరుపతిలోని టిటిడి క్యాంటీన్ వద్ద గల కొత్త జాబిలి భవనంలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు వారి వారి టిటిడి స్మార్ట్ ఐడీ కార్డులతో ప్రసాదాలను స్వీకరించాలని టిటిడి కోరుతోంది. టిటిడి పింఛన్‌దార్లు / వారి కుటుంబ పింఛన్ దారులు / సిపిఎస్ వారికి ఒక పెద్ద లడ్డూ, ఒక వడ అందజేస్తారు.పిపిఓ నంబర్ల వారీగా ప్రసాదాల పంపిణీ జరుగుతుంది. అక్టోబర్ 15, 16 తేదీలలో 164 నుండి 5,500 వరకు, అక్టోబర్ 17వ తేదీన 5,501 నుండి 7,000 వరకు, అక్టోబర్ 18న 7,001 నుండి 8,500, అక్టోబర్ 22న 8,501 నుండి 10,000 వరకు, అక్టోబర్ 23వ తేదీన 10,000 నుండి 12,500 వరకు, అక్టోబర్ 24వ తేదీన 12,500 నుండి మిగిలిన పిపిఓ నెంబర్ల వారికి ప్రసాదాలు అందిస్తారు. విశ్రాంత ఉద్యోగులు, కుటుంబ పింఛన్‌దారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచు కుని శ్రీవారి ప్రసాదాలను స్వీకరించాలని కోరడమైనది.

# నవంబరు 17 నుండి 25 వరకు పద్మావతి అమ్మవారి వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు పద్మావతి అమ్మవారి వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబరు 17 నుండి 25వతేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. నవంబరు 16వ తేదీన అంకురార్పణ నిర్వహిస్తారు. బ్రహ్మోత్స వాల నేపథ్యంలో నవంబరు 11న కోయిల్‌ఆళ్వార్ తిరుమంజనం చేపడతారు. బ్రహ్మోత్సవాల్లో ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగనున్నాయి.

**వాహనసేవల వివరాలు:-** 17-11-2025 (సోమవారం) ధ్వజారోహణం( ధనుర్‌లగ్నం) చిన్నశేషవాహనం 18 (మంగళ వారం) ఉదయం పెద్దశేషవాహనం, రాత్రి హంసవాహనం 19న(బుధవారం) ఉదయం ముత్యపుపందిరి వాహనం, రాత్రి సింహవాహనం 20న (గురువారం) ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రి హనుమంతవాహనం 21(శుక్ర వారం) ఉదయం పల్లకీ ఉత్సవం, రాత్రి గజవాహనం 22(శనివారం) ఉదయం సర్వభూపాల వాహనం, సాయంత్రం స్వర్ణరథం, రాత్రి గరుడ వాహనం 23(ఆదివారం) ఉదయం సూర్య ప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం 24(సోమవారం) ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వవాహనం 25 (మంగళవారం) ఉదయం పంచమీతీర్థం ధ్వజావరోహణం.




జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116


# 17 నుండి శ్రీ కల్యాణ వెంకన్న పవిత్రోత్సవాలు

## మూడు రోజులు పాటు పత్రోత్సవాలు
## కల్యాణోత్సవం, నిత్య సేవలు మూడు రోజులు రద్దు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం శ్రీనివాసమంగాపురంలో వెలసిన శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో అక్టోబరు 17 నుండి 19వ తేదీ వరకు పవిత్రోత్సవాలు జరుగనున్నాయి.

**పవిత్రోత్సములు విశిష్టత....** పరమాత్మును శాస్త్రోక్తముగా అర్పించుట బ్రహ్మాది దేవతలకు కూడా సాధ్యం కాని పని, అజ్ఞానులమైన, అశక్తులమైన, అల్పజ్ఞులమైన మనచే చేయబడు అర్చన మంత్రహీనం, ద్రవ్యహీనం, భక్తి హీనం, శ్రద్ధాహీనం, క్రియాహీనం అవుతుంటుంది. ఆగమోక్తంగా జరుపు నిత్య - వార - మాస - పక్ష - నక్షత్ర -సంవత్సరము లందు జరుగు అర్చన, స్నపన, ఉత్సవ, విశేష పూజాదులలో తెలిసీ తెలియని దోషాలు సంభవిస్తే అది సంపూర్ణ ఫలితం ఇవ్వదు. శ్రీమన్నారాయణునకు చేయు అర్చనా దోషములతో పాటు, అన్ని దోషములు నివారింపచేయునది, సర్వాభీష్టములను అంతించునది, యజ్ఞ ఫలమును ప్రసాదించునది, మన ఆత్మశరీరం ఇంద్రియము లు వాక్కు, కర్మలను పవిత్రములుగా చేయునది పవిత్రోత్సవం.

**అక్టోబర్ 16న అంకురార్పణ....** శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారికి ఈ పవిత్రోత్సవ సేవ అత్యంత వైభవంగా నిర్వహించేందుకు టిటిడి ఏర్పాట్లు చేపట్టింది. ఇందులో భాగంగా అక్టోబరు 16వ తేదీన ఉదయం 9 గంటలకు ఆచార్య ఋత్వికరణం, సాయంత్రం 6గంటలకు పుణ్యాహవాచనం, మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం, అంకు రార్పణంతో ఈ ఉత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభం కానున్నాయి. పవిత్రోత్సవాల్లో మొదటి రోజైన అక్టోబరు 17వ తేదీన ఉదయం యాగ శాలలో వైదిక కార్యక్రమాలు, సాయంత్రం 6.30 గంటలకు పవిత్ర ప్రతిష్ఠ నిర్వహించ నున్నారు. రెండో రోజు అక్టోబరు 18వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు పవిత్ర సమర్పణ చేస్తారు. చివరిరోజు అక్టోబరు 19వ తేదీ రాత్రి 7 గంటలకు పూర్ణాహుతి తదితర వైదిక కార్యక్రమాలతో పవిత్రోత్సవాలు ముగియనున్నాయి.



పవిత్రోత్సవాల సందర్భంగా మూడు రోజుల పాటు ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. అదేవిధంగా ప్రతిరోజు సాయంత్రం 5 గంటలకు స్వామి, అమ్మవార్ల వీధి ఉత్సవం నిర్వహించనున్నారు. భక్తులు రూ. 516 చెల్లించి ( ఇద్దరు భక్తులు - ఒక రోజుకు) సంపూర్ణ అర్చనా ఫలమును అందించు ఈ పవిత్రోత్సవ సేవ యొక్క వైదిక కార్యక్రమాలలో పాల్గొన వచ్చు. సేవలో పాల్గొన్న వారికి ఒక పవిత్ర మాలతోపాటు ఒక ఉత్తరీయం, రవిక మరియు అన్నప్రసాదం బహుకరించబడును. శ్రీవారి వార్షిక పవిత్రోత్స వాలు సందర్భంగా అక్టోబర్ 16న తిరుప్పావడ సేవను, అక్టోబర్ 17 నుండి 19 వరకు నిత్య కళ్యాణోత్సవం సేవలను రద్దు చేశారు.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

పూతలపట్టు నియోజకవర్గం :
1.పూతలపట్టు
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి
గంగాధర నెల్లూరు నియోజకవర్గం :
1.గంగాధర నెల్లూరు
సూళ్లూరుపేట నియోజకవర్గం :
1.నాయుడుపేట

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరంలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామివారికి పాలు పెరుగు తేనె చందనం పసుపు కొబ్బరి నీళ్లతో అభిషేకించారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయం దర్శించుకున భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రామ్ శెట్టి రాజశేఖర్, కమిటీ సభ్యులు రాధాకృష్ణ యాదవ్, వినయ్, గోవింద స్వామి, తులసి, సెల్ వి, అమరావతి కమిటీ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో వెలిసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అమ్మవారికి పాలు పెరుగుతేనే హరిద్రవ చందనం కూడిన అభిషేక అర్చన నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అమ్మవారికి మహిళలు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయం వద్ద అమ్మవారికి రాహుకాలం పూజలు కుంకుమార్చనలు దీపారాధన నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్ రాయల్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అమ్మవారిని అది సంఖ్యలో దర్శించుకున్నారు.

## ఓట్ చర్ గద్ది చోడ్‌పై ప్రజాభిప్రాయ సంతకాలు సేకరణ



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి, డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు గారి ఆదేశాల మేరకు ఓట్ చొర్ గద్దిచోడ్ కార్యక్రమంపై ప్రజాభిప్రాయ సంతకాలు సేకరణ కార్యక్రమం శ్రీకాళహస్తి మండలం వాంపల్లి గ్రామంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి అంటే ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ప్రధాన భూమిక పోషిస్తుంది అని ఇంతటి స్వాతంత్ర్య ప్రతిపత్తి కలిగినటువంటి సంస్థలే ఓట్లు అవకతవకులకు పాల్పడుతుంటే భారతదేశంలో ప్రజాస్వామ్యం అభాసు పాలవుతుంది అని రాబోవు రోజుల్లో ఇటువంటి అవకతవకలు జరగకుండా ప్రజల్లో చైతన్యం నింపడం కొరకు కాంగ్రెస్ పార్టీ మరింత తీవ్ర స్థాయిలో ఓట్ చొర్ గద్దిచోడ్ కార్యక్రమంను ప్రజల్లోకి తీసుకువెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, శ్రీకాళహస్తి మండలం యువజన అధ్యక్షులు నవీన్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

### సీఎం సహాయ నిధి కింద
## రూ.8. 45లక్షల చెక్కులు పంపిణీ

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం తాసిల్దార్ కార్యాలయం వద్ద ఎస్ఆర్ పురం మండలం సంబంధించి సీఎం సహాయనిధి కింద ఎనిమిది లక్షల 45 వేల రూపాయలు విలువచేసే చెక్కులను లబ్ధిదారులకు గంగాధర నెల్లూరు శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం థామస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఈ చెక్కు తీసుకోవడం ద్వారా ఆనందంగా ఉందని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వానికి మరియు శాసనసభ్యులకు దీని సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాలు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ బిజెపి నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# పంచాయతీలు అభివృద్ధి దిశలో పయనించాలి




**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీలు స్వంత వనరులను అన్వేషించుకోవడం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకుని అభివృద్ధి దిశగా పయనించాలని ఎంపిడిఓ ప్రమీల రాణి అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, కార్యదర్శులకు స్వంత వనరులు – అభివఅద్ధి అనే అంశంపై రెండు రోజుల పాటు శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా మొదటి రోజు మంగళవారం నాడు సర్పంచ్ లకు పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ప్రమీలరాణి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పాలకవర్గాలు ఆగ్రామ ప్రజలపై ఎటువంటి భారాన్ని మోపకుండా ప్రత్యామ్నాయ మార్గాలు అవలంభించి ఆదాయ వనరులను సమకూర్చుకోవాలని సూచించారు. అనంతరం గ్రామాల వారీగా చేపడుతున్న అభివఅద్ధి పనుల ప్రగతిని అడిగి తెలుసుకుని పలు సూచనలు, సలహాలను అందజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరం గ్రామ పంచాయతీల అభ్యున్నతికి కృషి చేస్తున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ ల సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి, ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కందమూడి శివకుమార్, పంచాయతీ కార్యదర్శులు శ్రీరాములు, శ్రీ హరి, శివ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# కుప్పం షాదీమహాల్ ఛైర్మన్‌గా సర్దార్ బాషా



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం పట్టణంలోని షాదీ మహల్ చైర్మన్ గా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శ్రీకాంత్ ప్రతిపాదనల మేరకు కుప్పం షాదీఖానా చైర్మన్ గా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సీనియర్ నేత సర్దార్ భాషాతో పాటు మరో నలుగురిని సభ్యులుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. సభ్యులుగా అబ్దుల్ గఫార్, ఫరుక్, మహదార్, సహనజ్, ఉర్దూ అకాడమీడైరెక్టర్ కొనసాగుతారు. కన్వీనర్‌గా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఉంటారు. నూతనంగా నియమితులైన కుప్పం షాదీఖానా చైర్మన్ సర్దార్ భాష మరియు కమిటీ సభ్యులను ఎమ్మెల్సీ శ్రీకాంత్ మంగళ వారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ సర్దార్ భాష మాట్లాడుతూ తనపై నమ్మకముతో పదవి అప్పగించిన సీఎం చంద్రబాబు నాయుడుకు, ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ కు, ఆర్టిసి వైస్ చైర్మన్ మునిరత్నంకు, పికేఎం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులు అజ్మతుల్లా, అన్సర్ భాష, నబీ ఉల్లా, గణి ఉల్లా, ఖాసీం జాలు, జమీర్ ఉమెర్, ముజీబ్, జావిద్, రియాజ్ ఇస్మాయిల్, అల్లా భగష్, ఇర్ఫాన్, బళ్లా జమీర్, ఖాదర్, సాగీర్, ఆదిల్, నిస్సార్, ఉబేద్ తదితరులు పాల్గొన్నారు.

## తుంబపాల్యం ,ఈచినేరుపల్లి, పెరుమాళ్ళపల్లి గ్రామపంచాయతీల వైకాపా గ్రామ కమిటీలు కార్యక్రమం



**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** బంగారుపాలెం మండలం కు సంబంధించిన తుంబపాలెం, పెరుమాళ్ళపల్లి, ఈచినేరుపల్లిపలి ్లగ్రామపంచాయతీ లు నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కమిటీలు, అనుబంధవిభాగాల కమిటీలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల ప్రజా ఉద్యమం పోస్టర్, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ను ప్రారంభించిన పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్ వైయస్ఆర్ సీపీ నేతలు..వైయస్ఆర్ సీపీ పూతలపట్టు నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్.. మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్ద ప్రజా ఉద్యమం ప్రారంభం కాబోతుంది, ఈ రోజు నుండి 45 రోజులకు పైగా ఈ కార్యక్రమం కొనసాగుతుంది, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై ప్రజా ఉద్యమం చేపట్టి గవర్నర్ దృష్టికి తీసుకెళతాం..అక్టోబర్ 28న నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ర్యాలీలు, నవంబర్ 12న జిల్లా కేంద్రాల్లో భారీ ర్యాలీ చేపట్టి వినతిపత్రాలిస్తాం, నవంబర్ 23న జిల్లా కేంద్రాల నుంచి సంతకాల పత్రాలు కేంద్ర కార్యాలయానికి పంపిస్తాం, నవంబర్ 24న సంతకాల సేకరణ పత్రాలు కేంద్ర కార్యాలయానికి చేరుకుంటాయి, నవంబర్ 25న జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో గవర్నర్ కు కోటి సంతకాలను అందజేస్తాం, మేధావి వర్గాలు, ప్రజాసంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు సంతకాల సేకరణలో పాల్గొనాలని కోరుతున్నాం.. 17 మెడికల్ కాలేజీలు,టీచింగ్ ఆసుపత్రుల యజ్ఞానికి జగన్ మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారు.. వందేళ్లలో కేవలం 12 మెడికల్ కాలేజీలే ఉన్నాయి, జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టారు, ఐదు మెడికల్ కాలేజీలు పూర్తి చేశారు, మరో మూడు తుదిదశకు చేరుకున్నాయి, చంద్రబాబు ఈ మెడికల్ కాలేజీలను పూర్తి చేయడానికి మనసు రావడం లేదు, జగన్ మోహన్ రెడ్డి అన్ని సదుపాయాలు సమకూర్చినా చంద్రబాబు అడుగు ముందుకు వేయడం లేదు, పులివెందుల మెడికల్ కాలేజ్ పై చంద్రబాబు మనసులో కక్ష పెంచుకున్నారు, ప్రభుత్వం మెడికల్ కాలేజీలు పూర్తి చేయడం పెద్ద కష్టమేమీ కాదు, పీపీపీ వల్ల తన మనుషులకు లాభం చేకూర్చాలన్నదే చంద్రబాబు ఆలోచన, ఇప్పటికే ఐదు మెడికల్ కాలేజీలను తన మనుషులకు పీపీపీలో ఇచ్చేశాడు, ఆ కాలేజీల భూములను తాకట్టు పెట్టి వాళ్లు డబ్బు తెచ్చుకుంటారు, ప్రజలు మళ్లీ ప్రైవేట్ ఆసుపత్రులకు పోవాల్సిన పరిస్థితిని తెస్తున్నారు..

**పేదలపై చంద్రబాబుకి ఇంత కక్ష ఎందుకు?**

మెడికల కాలేజీల పై చంద్రబాబు కుట్రలకు అడ్డుకట్ట వేసే బాధ్యతను వైయస్ఆర్ సీపీ తీసుకుంది, ఇందులో భాగంగానే జగన్ మోహన్ రెడ్డి నిన్న నర్సీపట్నంలో పర్యటించారు, దేశమంతా సూపర్ స్పెషాలిటీ వైద్యుల కొరత ఉంది, గత ఐదేళ్లలో సూపర్ స్పెషాలిటీ వైద్యుల కొరతను తీర్చే ప్రయత్నం చేశాం, పేదల కల నిజమవుతున్న సమయంలో చంద్రబాబు ఒక్కసారిగా మళ్లీ వెనక్కి తీసుకుపోయారు, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలని కుట్ర పన్నారు, ఆ కుట్రను అమలు చేసే దిశగా చంద్రబాబు అడుగులు ముందుకు వేశారు..ఈ కుట్రను కచ్చితంగా తిప్పికొట్టాలి అని పూతలపట్టు నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బంగారుపాళ్యం మండల పార్టీ కన్వీనర్ పాలేరు రామచంద్ర రెడ్డి, రాష్ట్ర పాల ఏకరి విభాగం కమిటీ అధ్యక్షులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎం.బి.కుమార్ రాజా,రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ మరియు మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, మండల వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కృపా సాగర్ రెడ్డి, రాష్ట్ర రైతు విభాగ సంయుక్త కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి సీనియర్ నాయకులు ప్రకాశ్ రెడ్డి,రాష్ట్ర సోషియల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి జిన్నావుల సురేంద్ర, జిల్లా కార్యదర్శి తోటా గోవిందస్వామి, జిల్లా ట్రేడ్ యూనియన్ కార్యదర్శి రఘుపతి రాజు,నియోజక వర్గ సోషియల్ మీడియా అధ్యక్షులు రెడ్డప్ప, మండల ఎస్సిసెల్ అధ్యక్షులు నాగరాజు,మండల రైతు విభాగం అధ్యక్షులు అరుణామల్ రెడ్డి,మండల సోషియల్ మీడియా అధ్యక్షుడు శైలేష్, స్థానిక నాయకులు సుధాకర్ రెడ్డి సర్పంచ్ అనురాధ, రమేష్ హరి, దుర్వాసులు, బాలాజీ, సుధా, గ్రామస్తులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ నిరంతర కృషితోనే గూగుల్ విశాఖకు రాక

**- సూపర్ సిక్స్..సూపర్ హిట్**
**- హైదరాబాద్ సిటీ తరహాలో అమరావతి**
**-రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్**




**తిరుపతి సిటీ, మేజర్ న్యూస్:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గూగుల్ సంస్థ వైజాగ్ లో స్థాపించడం వెనుక మంత్రి నారా లోకేష్ నిరంతర కృషి ఉందని రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ తెలియజేశారు. మంగళవారం స్థానిక ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరసింహ యాదవ్ మాట్లాడారు.గూగుల్ సంస్థ వైజాగ్లో నెలకొల్పడం వలన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు మెండుగా వస్తాయన్నారు. మంత్రి నారా లోకేష్ యువగళాం పాదయాత్రలో రాష్ట్ర ప్రజలకు , యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత సీఎం నారా చంద్రబాబునాయుడు కి, మంత్రి నారా లోకేష్ బాబుకి దక్కుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయినా విషయాన్ని గుర్తు చేశారు. అమరావతి రాజధాని నిర్మాణం అంచెలం చెలుగా జరుగుతుందని, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అహంకారానికి అమరావతి నిర్వీర్యమైందని బాధపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇంటికి వెళ్లి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై చంద్రబాబు, లోకేష్ చర్చించడం అభినందనీయమన్నారు. దేశంలో జీఎస్టీ తగ్గడం వలన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గాయని ఆ ఘనత సీఎం చంద్రబాబు నాయుడు కే దక్కుతుందన్నారు. మంత్రి నారా లోకేష్ చదువుతో రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు 16 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలను ఇచ్చిన ఘనత మంత్రి నారా లోకేష్కి దక్కిందన్నారు. గతంలో నేను తుడా చైర్మన్ గా పని చేసేటప్పుడు శ్రీనివాస మంగాపురం నుండి శ్రీకాళహస్తి వరకు స్వర్ణ ముఖి నది ఇరుపక్కల రివర్ ఫ్రంట్ రోడ్డు ను మాస్టర్ ప్లాన్ లో ఉంచడం జరిగింది. సీఎం నారా చంద్రబాబు నాయుడు 15 నెలల పరిపాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందని, ఉచిత బస్సు, పెన్షన్లు పెంచడం కూటమి ప్రభుత్వానికే సాధ్యం అయిందన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు హయాంలో అమరావతి, వైజాగ్ రెండు ప్రాంతాలు రాకెట్ వేగంతో అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. యంగెస్ట్ స్టేట్గా ఉన్న నవ్యాంధ్రప్రదేశ్ హైఎస్ట్ ఇన్వెస్ట్ మెంట్స్ స్టేట్గా నిలుస్తుంది. యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో ఒకవైపు లోకేష్ నిరంతర కృషితోనే.. గూగుల్ విశాఖకు రాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మరోవైపు మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమించి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కంపెనీలను రాష్ట్రానికి తీసుకువస్తున్నారు. 12 నెలలు పాటు శ్రమించి నేషనల్ పాలసీల్లో కూడా మార్పులు చేయించి 2 లక్షల మందికి ఉపాధి కల్పించి రూ.1.33 పెట్టుబడులు పెట్టే గూగుల్ క్లౌడ్ సంస్థను రాష్ట్రానికి తీసుకురా వడంలో మంత్రి నారా లోకేష్ కృషి అభినందనీయం. దేశంలోనే 15 బిలియన్ డాలర్ల ఎఫ్డిఐను సాధించడం ఇదే తొలిసారి. హైదరాబాద్లో మైక్రోసాఫ్ట్ రావడంతో టెక్ అభివృద్ధికి ఎలా గేమ్ చేంజర్ అయిందో, అలా ఇప్పుడు గూగు ల్ విశాఖకు రావడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివృ ద్ధికి గేమ్ చేంజర్గా మార నుంది. అభివృద్ధి వికేంద్రీకరణను మాటలకే పరిమితం చేయకుండా శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకు ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిది. ప్రపంచం మొత్తం నేడు సిటీ ఆఫ్ డెస్టినీ వైపే చూస్తుంది. గూగుల్ క్లౌడ్ సంస్థ నేడు మన ప్రభుత్వం ఒప్పందం శుభపరిణామం. ప్రపం చంలోనే అమెరికా తర్వాత అతిపెద్ద, దేశంలోనే తొలి ఏఐ హబ్ను గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖలో ఏర్పాటు చేయబోతుంది. ఈ డేటా సెంటర్ ద్వారా గ్రామీ ణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు వ్యవసా యం, వైద్యం, విద్య రంగాలు మెరుగుపడతాయి. వివిధ దేశాలకు నేరుగా కంప్యూటర్ డేటా పం పేందుకు, బ్రాడ్బ్యాండ్ వేగాన్ని పెంచేందుకు సముద్ర గర్భ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు గూగుల్ విశాఖలో ఏర్పాటు చేయనుంది. ఈ సబ్ సీ కేబుల్ నెట్వ ర్క్ను అంతర్జాతీయ నెట్వర్క్కు కనెక్ట్ చేసి, దేశంలోని వివిధ ప్రాంతాల్లోని డిజిటల్ ఆధారిత వ్యవస్థలకు గూగుల్ అనుసంధానం చేయనుంది. దీంతో అంతర్జాతీయ స్థాయిలో విశాఖపట్నం కనెక్టివిటీ కేంద్రంగా మారనుంది. ఈ హబ్లోని ఏఐ టెక్నాలజీ ద్వారా గూగుల్ సెర్చ్, యూట్యూ బ్, జీ మెయిల్, యాడ్స్, క్లౌడ్ వంటి ఇతర గూగుల్ సేవలు విశాఖ నుంచే ప్రపంచానికి అం దించబడనున్నాయి. దేశం మొత్తం గర్వించే సంస్థ రాష్ట్రానికి వస్తే దేశ వ్యాప్తంగా అందరూ ప్రశంసిస్తుంటే వైసీపీ నేతలు స్వాగతించకుండా గూగుల్ క్లౌడ్ సంస్థకు భూములు ఇవ్వకుండా అడ్డుపడి ఆ సంస్థపై కూడా తప్పుడు ప్రచారం చేసేందుకు కుట్రలు చేయడం దుర్మార్గం. కార్యక్రమంలో నరసింహ యాదవ్తో పాటు రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్ర కోటి సదాశివం, శ్రీ గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్, టిడిపి నేతలు రవిశంకర్ యాదవ్,చెంగయ్య శ్రీరాములు,రామారావు పాల్గొన్నారు.



## భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటాం : తాహశీల్దార్

**వాకాడు, మేజర్న్యూస్ :** మండలంలోని రెడ్డిపాలెం బిట్టు వన్, బాలాజీ నగర్ గ్రామాల మహిళలు మంగళవారం ప్రభుత్వ భూమి భూ ఆక్రమణ జరుగుతుందని వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ తో గ్రామస్తులు మాట్లాడుతూ ఆ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను కొందరు దురాక్రమణ చేస్తున్నారని తెలిపారు, ఎన్నో ఏళ్లగా సొంత భూమి లేక కూలీ పనులు చేసుకుని చూస్తున్నామని బాధ ఆవేదన వ్యక్తం చేశారు, మా ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించి పంపిణీ చేయాలని కోరారు. తాసిల్దార్ ఇక్బాల్ స్పందించి మాట్లాడుతూ భూ ఆక్రమణ దారుల పై చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## చదువుకున్న పాఠశాలలో ఉపాధ్యాయుడిగా రావడం గర్వంగా ఉంది

– మున్సిపల్ టీచర్ ప్రభు కుమార్



శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ లొ శ్రీకాళహస్తి పట్టణం పురపాలక సంఘంనకు ఎంపికైన 22 మంది ఉపాధ్యాయులలో కొప్పుల ప్రభు కుమార్ మెగా డీఎస్సీలో 50 వ ర్యాంక్ సాధించాడు. సందర్భంగా ప్రభు కుమార్ చదువుకున్న శ్రీకాళహస్తి పట్టణం భాస్కర్ పేట స్కూల్ లో ఉపాధ్యాయుడిగా కౌన్సిలింగ్లో వచ్చినందుకు సంతోషం వ్యక్తం చేశారు. నేను స్థానికంగా ఉన్న ప్రాంతంలో కూడా పనిచేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని సంవత్సరాలు కృషి, పట్టుదల వల్ల ఉత్తమమైన ర్యాంకు సాధించానని వచ్చిన ఈ అవకాశాన్ని విద్యార్థులను మంచి ప్రయోజకులుగా తీర్చిదిద్దుతానని ఈ సందర్భంగా చెప్పారు.

## సారా స్వాధీనం-వ్యక్తి అరెస్ట్

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** అక్రమంగా తమ వ్యవసాయ పొలం వద్ద సారాయిని నిల్వ ఉంచిన వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి 8 లీటర్లు సారాను స్వాధీనం చేసుకున్నట్లు వెదురుకుప్పం ఎస్సై వెంకటసుబ్బయ్య తెలిపారు. వెదురుకుప్పం మండలం వావిలు చేను గ్రామానికి చెందిన జగన్నాథరెడ్డి (59) మంగళవారం తమ వ్యవసాయ పొలం వద్ద నాటు సారా ఉంచుకున్నారన్న సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడులు నిర్వహించగా అతని పొలం వద్ద ఉన్న ఎనిమిది లీటర్లు సారాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై చెప్పారు

## తప్పిపోయిన బాలుడిని 30 నిమిషాల్లో సురక్షితంగా గుర్తించిన వెస్ట్ పోలీసులు

**తిరుపతి బ్యూరో, మేజర్న్యూస్:** తిరుపతి రుయా హాస్పిటల్ వద్ద తల్లితండ్రుల వద్దనుండి తప్పిపోయిన చిన్న బాలుడిని తిరుపతి వెస్ట్ పోలీస్ స్టేషన్ సిబ్బంది కేవలం 30 నిమిషాల వ్యవధిలోనే సురక్షితంగా గుర్తించి తల్లితండ్రుల ఒడికి చేర్చారు. తల్లితండ్రులు పోలీసులకు సమాచారం అందించగానే, వెస్ట్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తక్షణమే స్పందించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఆసుపత్రి ప్రాంగణం, సమీప ప్రాంతాలు, రోడ్లపై సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తూ చుట్టూ ప్రక్కల వెతికారు. కేవలం అర్థగంటలోనే బాలుడిని సురక్షితంగా గుర్తించి తల్లితండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా బాలుడి తల్లితండ్రులు కన్నీటి కళ్ళతో పోలీసులు చూపిన స్పందన, మానవతా విలువలు, సేవాస్ఫూర్తిని ప్రశంసిస్తూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., వెస్ట్ పోలీస్ సీఐ ,స్టేషన్ సిబ్బంది చూపిన వేగవంతమైన చర్యను అభినందించారు. చిన్న పిల్లలు లేదా పెద్దవారు తప్పిపోతే వెంటనే 112 నంబర్ లేదా సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



**పోలీస్ వారి జాగ్రత్త సూచన:**

ప్రజలు ఆసుపత్రులు, బస్ స్టాండ్లు, దేవాలయాలు వంటి జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో చిన్నారులపై ఎప్పటికప్పుడు దృష్టి ఉంచాలి. తాత్కాలిక నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉంటుంది. చిన్నారుల భద్రత అంటే సమాజ భద్రత అని గుర్తుంచుకోవాలి.

## సూపర్ జిఎస్టీ-సూపర్ సేవింగ్స్పై అవగాహన

**గూడూరు, మేజర్న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు మేలు చేకూర్చే విధంగా జిఎస్టీలో మార్పులు తీసుకువచ్చారని కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం పురపాలక సంఘ కార్యాలయంలో సూపర్ జిఎస్టి- సూపర్ సేవింగ్స్ కార్యక్రమంపై అవగామన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవారంగం సంబంధించిన వారితోపాటు వ్యాపారస్తులతో కలిసి సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఈ కార్యక్రమంలో జీఎస్టీ ధరలు తగ్గింపు పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. వ్యాపారస్తులు కూడ తగ్గిన జిఎస్టి ధరలను ప్రజలకు తెలియజేయాలని



ప్రజా ప్రతినిధులతో అధికారులతో కలిసి ఈ కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.



## ఆరోగ్యం కేంద్రం సేవలు ప్రశంసనీయం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్న్యూస్:** ఎస్వియూలో ఉద్యోగులకు విద్యార్థులకు ఆరోగ్య కేంద్రం ద్వారా అందించే సేవలుపై విసి ప్రొఫెసర్ నర్సింగరావు అభినందించారు. నూతన విసిగా బాధ్యతలు చేపట్టిన ఆయన విశ్వవిద్యాలయంలో వివిధ విద్యాసంస్థలను పరిశీలిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం బాలుర భోజనశాలను ఆకస్మికంగా పరిశీలించారు. అక్కడే విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం విశ్వవిద్యాలయంలోని ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పనితీరుపై ఆరా తీశారు. అందిస్తున్న సేవలు అద్భుతంగా ఉన్నాయని తెలిపారు. అనంతరం ఆయన కొన్ని పరీక్షలు చేయించుకుని మందులను పరిశీలించారు.

# లెప్రసీ గురించి అవగాహన



ఏర్పేడు, మేజర్ న్యూస్: పాపా నాయుడు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో స్టేట్ శాంపుల్ సర్వే యూనిట్ వారు గ్రామీణ స్థాయిలో పనిచే యుచున్న ఆరోగ్య సిబ్బందికి లెప్రసి గురించి అవగాహన ఇవ్వడం జరిగింది. చర్మంపై స్పర్శ లేని మచ్చలు, కనుబొమ్మలు, కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం ,చెవులు వీపుపై నొప్పిలేని బుడికలు, కనురెప్పలు మూతపడకపోవడం ,ముక్కుదిబ్బడ, కాళ్ల చేతులు తిమ్మిర్లు లేక జూమ్ కలిగి ఉండడం ,అరిచేతులు అధికారంలో స్పర్శ కోల్పోవడం ,చల్లని లేదా వేడి వస్తువులను గుర్తించలేకపోవడం, చేతుల నుండి వస్తువులు జారిపోవడం, కాళ్లకు చెప్పులు జారిపోవడం ,తెలియకుండానే చేతులుకాళ్లో బొబ్బులు రావడం వంటి అనుమానిత లక్షణాలున్న వారు రేపు వారి వారి సచివాలయంలో ఉన్నటువంటి ఆరోగ్య కార్యకర్తల కు తెలియజేసిన, అటువంటి కేసులను స్టేట్ లెప్రసీ శాంపుల్ సర్వే టీం వారు పరీక్షించి లెప్రసీన కాదా గుర్తిస్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసీ, క్షయ నివారణ అధికారి ఆఫీసర్ శైలజ, జె ఉషారాణి సీనియర్ వైద్యాధికారి స్టేట్ శాంపుల్ యూనిట్, వెంకటరమణ ఫిజియోథెరపిస్టు జయ రామకృష్ణారావు, శ్రీనివాసరావు ముని సుబ్బరామిరెడ్డి డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్స్ ఎం సుబ్రహ్మణ్యం, కే మంజుల ఆరోగ్య పర్యవేక్షకులు సిహెచ్ ఓలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశలు పాల్గొన్నారు.

# వైసిపి వారే కల్తీ మద్యాన్ని తీసుకువచ్చారు..

## టిడిపి మండల అధ్యక్షుడు మాధవరెడ్డి





పుంగనూరు మేజర్ న్యూస్: గత వైసీపీ ప్రభుత్వంలో వైసీపీ వారే కల్తీ మద్యను తీసుకువచ్చారని టిడిపి మండలాధ్యక్షుడు మాధవరెడ్డి , బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీకాంత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైసిపి నాయకులు సోమవారం నారా వారి కల్తీ మద్యం కార్యక్రమాన్ని నిర్వహించి పట్టణంలో ర్యాలీగా వెళ్లి ఎక్సైజ్ అధికారులకు వినతి పత్రం సమర్పించడాని ఖండిస్తూ, గతంలో వైసిపి నాయకులు కల్తీ మద్యాన్నితయారుచేసి పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుకున్నారని, ఇప్పుడు కల్తీ మద్యం తయారు చేసిన వారు కూడా వైసీపీ నుండి వచ్చిన వారే, సీనియర్ టిడిపి నాయకులు కారని కూటమి ప్రభుత్వాన్ని భ్రష్టు పట్టించాలని కుట్ర పూరిత చర్యలో భాగంగానే వారు టిడిపిలో చేరారన వారు పేర్కొన్నారు. నిజాయితీ నిబద్ధతకు మారుపేరుగా ఉన్న కూటమి ప్రభుత్వం కల్తీ మద్యం తయారు చేసిన ,చేయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటుందన్నారు.

# జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టండి

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్: జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్నీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా పరిశ్రమలకేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి అవకాశాల పెంపులో భాగంగా పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పరిశ్రమల శాఖ ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. జిల్లాలో వ్యవసాయదారు లకు సహకరించని 3 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ పరిశ్రమలకు ప్రభుత్వం అందించే రాయితీలు నిలుపుదల చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించా రు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన నిమిత్తం వారికి అవసరమైన నైపుణ్యాల పెంపునకు చర్యలు చేపట్టడంలో భాగంగా జిల్లాలో గల పరిశ్రమలకు అవసరమైన శిక్షణ కలిగిన సిబ్బంది నిమిత్తం సంబంధిత పరిశ్రమ లతో సమన్వయం చేసుకుని, డిఆర్డిఏ, మెప్మా, ఉద్యానవన శాఖ అధికారుల సమన్వయంతో నియోజకవర్గాల స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవాలని జిల్లా పరిశ్రమల అధికారిని ఆదేశించారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూ కేటాయింపులు త్వరితగతిన మంజూరు చేయడం జరుగుతుం దని తెలిపారు. గంగాధర నెల్లూరు లోని పాలీ హౌస్ లకు సంబంధించి త్వరలో ఒక సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. చిత్తూరు తచ్చూరుకు జాతీయ రహదారి సమీపంలో ఉన్న పరిశ్రమలకు దారి ఏర్పాటు చేసేలా నేషనల్ హైవే పిడి చర్యలు చేపట్టాలన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పరిశ్రమల ఏర్పాటుకు రుణాల మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన రెవెన్యూ, అగ్నిమాపక, లేబర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, చుడా, తదితరాల నుండి అనుమతుల మంజూరు వేగవంతం చేయాలని సూచించారు. జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇప్పటి వరకు 1,551 సూక్ష్మ, చిన్న పరిశ్రమల ద్వారా రూ.22 కోట్లతో పరిశ్రమలు ఉత్పత్తి ప్రారంభించి 6,577 మందికి ఉపాధి కల్పించామన్నారు. ఇంకా రూ.3,663 కోట్ల పెట్టుబడులతో 52 భారీ, చిన్న, సూక్ష్మ పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గత మూడు నెలల కాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా 2,290 దరఖాస్తులు అందగా అందులో 2,209 మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎం ఎస్ ఎం ఈ లకు ప్రోత్సాహకాలకు సంబంధించి ఆగస్టు 2025 నుండి ఇప్పటి వరకు డిఐఈపిసి కి అందిన దరఖాస్తులలో 38 పరిశ్రమలకు సంబంధించి రూ.3 కోట్లు మంజూరుకు సిఫారసు చేయడమైనదన్నారు. పిఎంఈజిపి ద్వారా ఈ ఏడాది 148 యూనిట్లకు సంబంధించి రూ.5.88 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సూరిబాబు, జెడ్ ఎం సుబ్బారావు, ఎల్ డి ఎం హరీష్, ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి గుణ భూషణ్ రెడ్డి,ఫ్యాప్షియా ప్రతినిధి మధుబాబు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు..

చిత్తూరు కార్పొరేషన్ మేజర్ న్యూస్ : నిషేధిత సింగల్ యూస్ ప్లాస్టిక్ ను వినియోగించరాదని నగర పాలక ఆరోగ్య అధికారి డా.లోకేష్ హెచ్చరించారు. కమిషనర్ పి నరసింహ ప్రసాద్ ఆదేశాల మేరకు.. మంగళవారం సాయంత్రం నగరపాలక పరిధిలో పలు దుకాణాల్లో సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై ప్రజారోగ్య విభాగం అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎంహెచ్వో ఆధ్వర్యంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శుల బృందం నగరంలోని పొన్నియమ్మగుడి వీధి, చర్చివీధి, సుందరయ్యర్ వీధి, రాముడుగుడి వీధి, బజారు వీధి తదితర ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంహెచ్వో మాట్లాడుతూ... సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై నగరపాలక పరిధిలో ఇప్పటికే అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, అయినా దుకాణాల్లో వినియోగిస్తున్నట్లు సమాచారం రావడంతో ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లు చెప్పారు. ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ ప్రకారం పర్యావరణానికి హాని కలిగించే సింగల్ యూస్ ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించినట్లు చెప్పారు. నిబంధన ప్రకారం వీటిని ఉపయోగించ రాదన్నారు. మంగళవారం నాటి తనిఖీల్లో వివిధ దుకాణాల్లో నిలువచేసిన, వినియోగిస్తున్న సుమారు 200 కేజీల సింగల్ యూస్ ప్లాస్టిక్ ను సీజ్ చేసి, రూ.26వేలు అపరాధ రుసుం విధించినట్లు చెప్పారు. తనిఖీల్లో శానిటరీ ఇన్స్పెక్టర్ లోకనాథ్, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్లు హరి కిషన్, అశోక్, శానిటేషన్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలు, మేస్త్రీలు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం మామిడి రైతులకు సబ్సిడీ జమ చేసాం..

**20 వేల మందికి పైగా రైతులకు లక్ష రూపాయలకు మించి సబ్సిడీ జమ అర్హత ఉండి సబ్సిడీ జమ కాని రైతులకు అక్టోబర్ 30 లోపు వినతులు సమర్పించవచ్చు.. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



చిత్తూరు కలెక్టరేట్, మేజర్న్యూస్: మామిడి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం జిల్లాలోని 31,929 మంది రైతుల ఖాతాలకు రూ.146.84 కోట్లు సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో మామిడి రైతులకు సబ్సిడీ పై జిల్లా కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ పాత్రికేయుల సమావేశం లో జిల్లా ఉద్యాన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మామిడి రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం రూ.4 సబ్సిడీ ప్రకటించిన ప్రకారం జిల్లాలో 31,929 మంది రైతులకు సంబంధించి 3.67 లక్షల మెట్రిక్ టన్నుల మామిడికి రూ.146.84 కోట్లు డిబిటి పద్ధతిలో నేరుగా రైతుల ఖాతాలకు జమ చేశామన్నారు. ఇందులో బంగారుపాలెం మండలానికి చెందిన రైతులకు ఎక్కువ మొత్తం జమ అయ్యిందని, జిల్లాలో 20 వేల మందికి పైగా రైతులకు లక్ష రూపాయలకు మించి సబ్సిడీ జమ కావడం జరిగిందన్నారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో లేని విధంగా మామిడి రైతులకు సబ్సిడీ మరియు మద్దతు ధరలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అందించిందని, రైతులకు అండగా నిలిచిన ప్రభుత్వానికి జిల్లా మామిడి రైతాంగం తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ%-%క్రాప్ బుకింగ్, క్షేత్ర స్థాయి పరిశీలన అనంతరం సబ్సిడీ పరంగా ఖచ్చితమైన నిర్ధారణకు రావడం జరిగిందన్నారు. అర్హత కలిగి నగదు జమ కాని రైతులు ఆందోళన చెందనవసరం లేదని అక్టోబర్ 30వ తేది వరకు తమ వినతులను ఆర్ ఎస్ కె, మండల, జిల్లా స్థాయి ఉద్యాన అధికారులకు సమర్పించవచ్చునని, వారి అర్హతను 48 గం.లలో నిర్ధారించడం జరుగుతుందన్నారు. రూ.5 లక్షలకు మించి సబ్సిడీకి సంబంధించి 21 మంది రైతులు ఉన్నారని, వీరి అర్హతను పరిశీలించి నగదు జమ చేస్తామన్నారు. గుడిపాల, పుంగనూరు, బంగారుపాళెంలోని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ధరలను మామిడి రైతులకు అందించని కారణంగా ప్రభుత్వం పరంగా పరిశ్రమల శాఖ నుండి ఎటువంటి సహకారం అందించడం జరగదని, రైతులకు మేలు చేసే పరిశ్రమలకు మరింత ప్రోత్సాహకాలు, సహకారం అందించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు కేవలం రాజకీయంగా, వ్యాపారపరంగా మాత్రమే కాకుండా రైతుల సంక్షేమాన్ని కూడా కొంత వరకు దృష్టిలో ఉంచుకుని పని చేయాలని తెలిపారు.

# తప్పుడు ప్రచారం చేసిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసిన పోలీసులు

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి అర్బన్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మండపల్లె రామచంద్ర ఫిర్యాదు మేరకు, సోషల్ మీడియాలో తిరుపతిలో కల్తీ మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి అని తప్పుడు ప్రచారం చేసిన ఇద్దరు వ్యక్తులును గుర్తించి సోమవారం అరెస్టు చేయడమైనది. ఈ నెల 7న తిరుపతిలో కల్తీ మద్యం కలకలం ప్రజల భద్రత ఎక్కడ? అనే తెలుగు శీర్షికతో తప్పుడు వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా గమనించిన ఫిర్యాదుదారు మండపల్లె రామచంద్ర , అదే రోజు తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్‌ను సంప్రదించి తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు సమర్పించారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐ.పి.ఎస్.,ఆదేశాల మేరకు తిరుపతి డి.ఎస్.పి భక్తవచలం సూచనల మేరకు ఈస్ట్ సి.ఐ వారు ఫిర్యాదులోని అంశాలను పరిశీలించిన అనంతరం, సోషల్ మీడియా వేదికల ద్వారా తప్పుదారి పట్టించే సమాచారం ప్రసారం చేయబడినట్లు ప్రాథమికంగా నిర్ధారించి వీడియోలోని నిజానిజాలు, మూలం, స్వరూపం నిర్ధారించేందుకు ప్రాథమిక విచారణ జరిపిన తరువాత తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఫిర్యాదు దారునికి తెలియజేయబడింది



ప్రాథమిక విచారణలో 07.10.2025 తేదీన అనే ఇంస్టాగ్రామ్ అకౌంట్ ద్వారా తిరుపతిలో కల్తీ మద్యం కలకలం ప్రజల భద్రత ఎక్కడ అనే తెలుగు శీర్షికతో తప్పుడు వీడియో పోస్టు చేయబడినట్లు మరియు 11.10.2025 తేదీన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి అనే ఫేస్బుక్ అనే పేజీలో "తిరుపతిలో న్ బ్రాండ్ మద్యం తాగి అపస్మారక స్థితిలోకి వ్యక్తి" అనే తప్పుడు వీడియో ప్రచారం చేసినట్లు నిర్ధారించబడింది.అలాగే 13.10.2025 తేదీన కపిలతీర్థం సర్కిల్ ప్రాంతానికి సంబంధించిన వీడియోలో తిరుపతిలో మద్యం సేవించి పడిపోయిన వ్యక్తి అంటూ ఇంస్టాగ్రామ్ లో పోస్టు చేసి ప్రజల్లో ఆందోళన రేపే విధంగా తప్పుడు వార్తలను వ్యాప్తి చేసినట్లు బయటపడింది. ఈ వీడియోలు ఫోటోలు తిరుపతిలో ఎటువంటి కల్తీ మద్యం ఘటనలు జరగకపోయినా, ప్రజల్లో తప్పుడు అభిప్రాయం కలిగించే ఉద్దేశ్యంతో కావాలనే తయారు చేసి ప్రచారం చేసినట్లు విచారణలో తేలింది. దీనిపై తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయబడింది. కేసు విచారణలో భాగంగా సీసీ టీవీల పరిశీలన ద్వారా,టెక్నికల్ గా సేకరించిన సమాచారం ఆధారంగా వీడియోలు షూట్ చేసిన వ్యక్తి ఎ1 – చంద్రశేఖర్ వెంకటేశ్ (25 ), ఎంఎల్సీ శ్రీ సిపాయి సుబ్రహ్మణ్యం పర్సనల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నట్లు ఎ2 – బ్రుంగి నవీన్ (38 ), వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి సోషల్ మీడియా టీమ్ సభ్యుడు, భూమన అభినయ్ రెడ్డి తో సన్నిహిత సంబంధం కలిగినట్లు నిర్ధారించబడింది. వారి ఇరువురిని అదుపులోకి తీసుకొని విచారించగా, ఎ1, ఎ2 ఇద్దరూ కావాలనే ఈ వీడియోలను రికార్డు చేసి, ఎడిట్ చేసి, తప్పుడు వ్యాఖ్యానాలతో సోషల్ మీడియాలో పోస్టు చేసినట్లు ఒప్పుకున్నారు. వారందరూ కలసి తిరుపతి ఎక్సైజ్ శాఖ ప్రభుత్వంపై అపనిందలు మోపి ప్రజలను తప్పుదారి పట్టించే ఉద్దేశంతో ఈ కుట్రను పన్నినట్లు తేలింది.సాంకేతిక విచారణలో ఎ1, ఎ2 మొబైల్ ఫోన్లలోని వాట్సప్ కాల్ రికార్డులు, వీడియో షేరింగ్ టైమింగ్స్, మరియు సి సి టీవీ ఫుటేజీలు పరిశీలించగా, వారు నిరంతరంగా సంప్రదింపులో వుంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు వ్యాప్తి చేసినట్లు నిర్ధారణ అయింది.వారి చర్యల ద్వారా వారు కావాలనే తప్పుడు దుష్ప్రచార కంటెంట్‌ను సృష్టించి, ప్రభుత్వాన్ని, ఎక్సైజ్ శాఖను ప్రజా విశ్వాసాన్ని దెబ్బ తీయాలనే ఉద్దేశ్యంతో కుట్ర చేసినట్లు తేలింది.వీరి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అరెస్ట్ వివరాలను అదనపు ఎస్పీ రవిమనోహర ఆచారి శాంతి భద్రతలు తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ నందు పత్రికా ముఖంగా వెల్లడించారు.



## పీహెచ్‌సీ వైద్యుల డిమాండ్లను పరిష్కరించండి

**చంద్రగిరి మేజర్ న్యూస్:** పీహెచ్‌సీల వైద్యుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని పీహెచ్ సి వైద్య సిబ్బంది, సూపర్వైజర్ల సంఘం, డిమాండ్ చేశాయి . మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ప్రభుత్వ వైద్యుల కి మద్దతు గా నల్ల బ్యాడ్జీలు ధరించి సంఘీభవం తెలిపారు. వారు మాట్లాడుతూ గత 20 ఏళ్లకి పైగా పీహెచ్‌సీ వైద్యులు ఎటువంటి పదోన్నతులు లేకుండా ఒకే స్థాయిలో పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ఇది అన్యాయమన్నారు. నాలుగేళ్ల సర్వీసు దాటిన వారికి ప్రమోషన్లు కల్పించాలన్నారు. ఇన్ సర్వీస్ పీజీ కోటాను 30 శాతానికి పెంచాలన గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న వైద్యులకు 50 శాతం మూలవేతనం అదనంగా ఇవ్వాలన్నారు. ఎంఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు, ఎంపిహెచ్ఎస్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## వంకాయల సిద్దులయ్యను పరామర్శించిన రంగినేని చెంచయ్య నాయుడు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణ తెలుగు యువత ఉపాధ్యక్షుడు వంకాయల సిద్దులయ్య ఇటీవల ప్రమాదానికి గురై ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు వారిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిత్తూరు కోర్టుకు కుప్పం టీడీపీ శ్రేణులు

కుప్పం,మేజర్ న్యూస్: కుప్పం నియోజకవర్గానికి చెందిన టీడీపీ ముఖ్య శ్రేణులు మంగళవారం జిల్లా కోర్టులో హాజరయ్యారు. ప్రతిపక్ష నేత హోదాలో చంద్రబాబు నాయుడు రామకుప్పం మండలం,కొల్లుపల్లి గ్రామంలో పర్యటించినప్పుడు చోటు చేసుకున్న ఘటనలు నేపథ్యంలో వారిపై పలు కేసులు నమోదయ్యాయి. ఈ కేసులకు సంబంధించి మంగళవారం 27 మంది కోర్టులో హాజరయ్యారు.



## చారాలను సందర్శించిన జిల్లా గణాంక అధికారి జార్జి

**చౌడపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని పంచాయతీ కేంద్రం చారాల ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఆరోగ్య గణాంకాధికారి జార్జి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ మాత శిశు మరణాలను అరికట్టాలన్నారు. ఆరోగ్య కేంద్రం పరిధిలోని గర్భవతులను గుర్తించి వారూ జన్మించబోయే శిశువు ఆరోగ్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకోసం ఆరోగ్యం పౌష్టికాహారం పై గర్భవతులు బాధితులకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా అధిక ప్రమాదం స్థితిలో ఉన్న గర్భవతులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సందర్శించి అందరి ఆరోగ్య భద్రత బాధ్యతలు తీసుకొని ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం విలేజ్ క్లినిక్‌లో జరుగుతున్న పలు ఆరోగ్య విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం రామ్మోహన్ ,ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.






## 17న ప్రత్యేక విద్యుత్ అదాలత్

**నాయుడుపేట, మేజర్ న్యూస్**

నాయుడుపేట, సూళ్లూరుపేట డివిజన్ల పరిధిలోని వినియోగదారుల కోసం ఈ నెల 17వ తేదీ సూళ్లూరుపేటలోని సత్యసాయి ఫంక్షన్ హాల్ వద్ద 'ప్రత్యేక విద్యుత్ అదాలత్' నిర్వహిస్తున్నట్లు నాయుడుపేట ఆపరేషన్ డివిజన్ అధికారి శ్రీనివాసులు తెలిపారు. నాయుడుపేట, ఓజిలి, పెళ్లకూరు, సూళ్లూరుపేట, తడ తదితర మండలాల వినియోగదారులు పరిష్కారం కాని తమ సమస్యలను వ్రాతపూర్వకంగా తెలియజేసి పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

## అరకు ఇన్‌స్టెంట్ కాఫీని విడుదల చేసిన ఆర్గానిక్ ఇండియా..

**తిరుపతి, మేజర్ న్యూస్:** టాటా ఉత్పత్తి అయిన ఆర్గానిక్ ఇండియా ఇటీవల అరకు ఇన్ స్టంట్ కాఫీని విడుదల చేసింది. 100% ప్రీమియం అరబిక కాఫీ తో తయారు చేయబడిన సర్టిఫైడ్ ఆర్గానిక్ కాఫీ మిశ్రమం అని టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ ప్యాకేజ్ బేవరేజెస్ ఇండియా దక్షిణాసియా అధ్యక్షుడు పునీత్ దాస్ మీడియాకు వెల్లడించారు. మంగళవారం తిరుపతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. అత్యంత సహజమైన అరకు వ్యాలీ భూముల నుండి తీసుకోబడిన ఈ ఉత్పత్తి నైతికంగా సాగుచేసిన సేంద్రీయ పదార్థాల వేడుక అని చెప్పారు. పర్యావరణం స్థానిక సమాజాల సాధికారత పట్ల బ్రాండ్ యొక్క అంచలంచలమైన నిబద్ధతకు ఈ ఆవిష్కరణ ఒక నిదర్శనమని చెప్పారు. ఈ ఇనిస్టెంట్ కాఫీ కేవలం పానీయం కంటే ఎక్కువ ఇది ప్రతి కప్పులో కలిపిన స్వచ్ఛత స్థిరత్వం సంస్కృతి యొక్క మిశ్రమం అని పేర్కొన్నారు. అరకు లోయ నుండి కాఫీని సేకరించడం ద్వారా బ్రాండ్ ఉత్పత్తిని పెంచుతోందని ఇది స్థానిక గిరిజన రైతులకు వారి గొప్ప వ్యవసాయ వారసత్వాన్ని ప్రోత్సహించడమే కాకుండా సంరక్షించడం ద్వారా ప్రయోజనం చేకూరుస్తుందని తెలిపారు. ఈ అరకు కాఫీ ఉత్పత్తి 50 గ్రాముల ధర 500 ఆర్గానిక్ ఇండియా వెబ్సైట్, అమెజాన్, ఆర్గానిక్ ఇండియా స్టోర్ లతో సహా వివిధ ఈ కామర్స్ ప్లాట్ఫాములలో అందుబాటులో ఉంటుందని పునీత్ దాస్ తెలిపారు.

# జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్‌లకు ఆత్మీయ వీడ్కోలు

**గూడూరు డివిజన్లో సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా అందరినీ కలగలుపుకొనీ కష్టపడి పని చేశారు**

**జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్‌గా, సబ్ కలెక్టర్‌గా రాఘవేంద్ర మీనా జిల్లాకు చేసిన సేవలు ఎనలేనివి**

**జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్‌గా పని చేసి పరిశ్రమల డైరెక్టర్ గా,




బదిలీ పై ఢిల్లీకి వెళ్తున్న సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా చేసిన సేవలు ఎనలేనివి అని, జిల్లాలో సమర్ధవంతంగా పనిచేశారని కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ కొనియాడారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పరిశ్రమల డైరెక్టర్‌గా బదిలీపై వెళ్తున్న జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, బదిలీపై ఢిల్లీకి వెళ్తున్న రాఘవేంద్ర మీనాకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం మున్సిపల్ కమిషనర్ మౌర్య, డిఆర్ఓ నరసింహులుతో కలిసి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ అధ్యక్షతన కలెక్టరేట్లో సమావేశ మందిరంలో ఏర్పాటు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ మంచి మనసున్న వ్యక్తి అని, వారు సమర్ధవంతంగా జాయింట్ కలెక్టర్‌గా తమ బాధ్యతలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. క్లిష్టమైన తిరుపతి జిల్లాలో రెవెన్యూకు సంబంధించిన భూ సమస్యల పై పరిష్కార దిశగా ఎంతో కృషి చేశారని తెలిపారు. కష్టపడ్డారని తెలిపారు. భూ సమస్యలకు సంబంధించి ఎక్కడ ఎక్కువ మంది లబ్ది పొందుతారు అలాంటి విషయాలపై క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చూపారని తెలిపారు. జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇతర విఐపిలు జిల్లాకు సందర్శించినప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాయింట్ కలెక్టర్ ఎంతో సపోర్టుగా ఉన్నారన్నారు. ఫైల్స్ విషయంలో ఎలాంటి పొరపాట్లు కనిపించకుండా డ్రాఫ్టింగ్ చాలా అద్భుతంగా చేశారని వాటి మీద నైపుణ్యం కలిగి ఉన్నారని తెలిపారు. జిల్లాలో శ్రీసిటీ, నాయుడుపేట సెజ్, క్రిసిటీ పనులను పరిష్కరించారని తెలిపారు. ఎవరిని ఎక్కడ కూడా నొప్పించకుండా చాలా మెచ్యూరిటీ లెవెల్‌లో జిల్లాలో పనిచేశారని ఎలాంటి కల్మషంలేని వ్యక్తి అన్నారు. పిజిఆర్ఎస్‌కు సంబంధించి అర్జిదారుల ఇంటి వద్దకే నేరుగా వెళ్లి వారి సమస్యలకు పరిష్కారం చూపిన గొప్ప దయగల వ్యక్తి అని తెలిపారు. వారి పనితీరును రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి పరిశ్రమల డైరెక్టర్‌గా పదవిరావడం చాలాగొప్ప విషయం అని ఇరువురికి అంతా మంచి జరగాలని కోరుకున్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నేను జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి జిల్లా కలెక్టర్ ఎంతో సపోర్టుగా ఉండి సూచనలు, సలహాలు ఇచ్చి నాయకత్వంతో ముందుకు నడిపించారని, కలెక్టర్‌కి ధన్యవాదాలు అన్నారు. తిరుపతి జిల్లా వంటి క్లిష్టమైన జిల్లా అని చాలా ఛాలెంజ్‌గా తీసుకొని ఈ జిల్లాలో పని చేశానన్నారు. రెవెన్యూకు సంబంధించి వెబ్‌ల్యాండ్ కరెక్షన్స్, మ్యుటేషన్, రైల్వే, నేషనల్ హైవే పెండింగ్ పనులకు సంబంధించిన అన్ని విషయాలలో సమర్ధవంతంగా పనిచేయడానికి సంబంధిత రెవెన్యూ అధికారులు చాలా తోడ్పాటును అందించారని వారందరికీ కూడా



పేరుపేరునా కృతజ్ఞతలు అని తెలిపారు. గూడూరు సబ్ కలెక్టర్ మాట్లాడుతూ గూడూరు డివిజన్లో భూ సంబంధిత విషయాలపైన జిల్లాకలెక్టర్, జాయింట్ కలెక్టర్ సూచనల మేరకు పలు భూ సమస్యలను పరిష్కరించేలా ముందుండి నడిపించారని తెలిపారు. జాయింట్ కలెక్టర్ కి పరిశ్రమల డైరెక్టర్‌గా పదవి రావడం చాలా సంతోషంగా ఉందని, వారికి అంతా మంచి జరగాలని కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ చాలా సౌమ్యులు అని తమ విధులను సమర్ధవంతంగా




నిర్వర్తించారని తెలిపారు. జిల్లాలో పరిశ్రమలు చాలా ప్రాధాన్యత ఉందని వాటికి సంబంధించిన వెబ్ ల్యాండ్ కరెక్షన్స్, ఏపీఐఐసీ భూములకుసంబంధించిన రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, 22 ముఖ్యమైన పెండింగ్ పనులను కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని సకాలంలో పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. జాయింట్ కలెక్టర్‌గా శుభం బన్సల్, గూడూరు సబ్ కలెక్టర్‌గా రాఘవేంద్ర మీనా ఇరువురు ఇతర రాష్ట్రాలకు చెందిన వారు అని మన రాష్ట్రంలో మన జిల్లాలో పనిచేస్తూ మన తెలుగువారితో మమేకమై పిజిఆర్ కు సంబంధించిన అర్జీలా పరిష్కారానికి చాలా కృషి చేశారన్నారు. పరిశ్రమలు డైరెక్టర్ బదిలీపై వెళ్తున్న జాయింట్ కలెక్టర్, బదిలీపై ఢిల్లీకి వెళ్ళనున్న సబ్‌కలెక్టర్ రాఘవేంద్ర మీనా ఇంకా మంచి స్థాయిలో ముందుకు వెళ్లాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నానన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్, గూడూరు సబ్ కలెక్టర్ దంపతులను జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, డిఆర్ఓ, ఆర్డీవోలు, తాసిల్దార్లు, పలువురు అధికారులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆర్‌డిఓలు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, కిరణ్మయ, జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తాసిల్దారులు, రెవెన్యూ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సజ్జలను కలిసిన కామిరెడ్డి



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రరీజినల్ కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డిని మండలంలోని చిల్లకూరు గ్రామానికి చెందిన వైయస్ఆర్ రాష్ట్ర కార్యదర్శి, కందుకూరు నియోజకవర్గ వైసీపీ పరశీలకులు కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి తాడేపల్లిలోని పార్టీ క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. వారిని శాలువాతో సత్కరించారు. అనంతరం కందుకూరు, సూళ్లూరుపేట నియోజకవర్గ తాజా రాజకీయ విషయాలను వారితో చర్చించారు.

## వృద్ధులకు దుస్తులు వితరణ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక పట్టణంలోని వృద్ధులకు మంగళవారం ఉదయం



పలమనేరు పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం బోర్డు మెంబరుగా నియమితులైన సందర్భంగా యాచుకులకు బట్టలు ఇవ్వడం జరిగినదన్నారు. ఇంకనూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడతానని ఎంటిఆర్ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాశీ విశ్వేశ్వర స్వామి భక్తులకు ఇంకను మెరుగైన సేవలు చేపట్టడానికి కృషి చేస్తానన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగుజాగ్రత్తలు తీసుకుంటామన్నారు. ఆలయం అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.

## నులుకుంటలో క్షుద్ర పూజల కలకలం

**కుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నూలుకుంట గ్రామంలో సోమవారం రాత్రి చోటు చేసుకున్న క్షుద్ర పూజల ఘటన కలకలం రేపింది. కుప్పం మండల పరిధిలోని నూలు కుంటలో గుర్తు తెలియన వ్యక్తులు చేసిన క్షుద్ర పూజలు కలకలం రేపాయి. కుంకమ, నిమ్మకాయలతో క్షుద్రపూజలు చేసిన ఆనవాళ్లను నూలుకుంట గ్రామ కాపురస్తుడైన ఇంటి యజమాని మురుగప్ప ఆచారి మంగళవారం గుర్తించారు. ఇంటి ముందు గుర్తు తెలియని వ్యక్తులు నిమ్మకాయలు, కుంకుమ, కోడి గుడ్లు, బొట్టు ఇతర పదార్థాలను ఉంచడంతో గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటన గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.



## వాహనాలను తనిఖీలు చేపట్టిన సీఐ

**సూళ్లూరుపేటరూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో పలు చోట్ల మంగళవారం సూళ్లూరుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళీకృష్ణ వాహనాల తనిఖీలు నిర్వహించారు. సిఐ మురళి క్రిష్ణ వాహన దారులకు పలు సలహాలు సూచనలు ఇస్తూ వాహన దారులు సరైన పత్రాలు కలిగి ఉండాలని. అంతే కాకుండా మీ కుటుంబంలోని మైనర్లకు వాహనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వ కూడదని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా మీ వాహనాలకు నెంబరు ప్లేట్లు లేని వాహనాలను మాత్రం ఖచ్చితంగా సీజ్ చేస్తామని తెలిపారు. అంతే కాకుండా ద్విచక్ర వాహన దారుల ప్రాణాల కు రక్షణ కవచం లాంటి హెల్మెట్ దరించాలని సూచించారు. అంతే



కాకుండా పెండింగ్లో ఉన్న చలాన్లు వెంటనే చెల్లించాలని తెలియజేశారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్





**పలమనేరు, మేజర్‌న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సూపర్ జీఎస్టీ– సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పురపాలక సంఘ ప్రాంగణమునందు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి ఆధ్వర్యంలో బిల్డర్స్‌తో సమావేశం బిల్డింగ్ మెటీరియల్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ప్రజలకు ప్రభుత్వం వారు నిర్దేశించిన రేట్లను (జీఎస్టీ తగ్గుదలతో) ధర ఆదా పట్టిక ప్రదర్శన కరపత్రములు పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జీఎస్టీ 2.0 సంస్కరణలతో99 శాతం వస్తువులు సేవలు పన్ను రహితంగా ఉన్నాయని లేదా5 శాతం లేదా18 శాతం జీఎస్టీ ని కలిగి ఉన్నాయని గతంలో సిమెంట్ పై 28 శాతం ఉన్న జీఎస్టీ స్టీలు ఐరన్ ప్రొడక్ట్స్18 శాతం టైల్స్ అండ్ పెయింట్ కోటింగ్స్28 శాతం ఉన్న జిఎస్టి ఇప్పుడు 18 పివిసి పైప్స్ 18 శాతం ఉన్న జీఎస్టీ ఇప్పుడు 15 శాతం డొమెస్టిక్ స్టోర్స్ మార్బల్స్ 18 శాతం ఉన్న జిఎస్టి ఇప్పుడు15 శాతం కిరాణా సామాగ్రిపై జిఎస్టి 18 శాతం12 శాతం5 శాతం ఉండేదని ప్రస్తుతం నిల్5 శాతంగా ఉన్నదని 13 శాతం వరకు పొదవు రోజువారి నిత్యవసరాలు గతంలో18 శాతం12 శాతం ఇప్పుడు 5 శాతం13 శాతం ఇప్పుడు పొడవు ఉన్నదని ఆరోగ్యం జీవిత బీమాపై గతంలో 18 శాతం ఉండేదని నిల్(18 వరకు పొడవు) మందులు స్టేషనరీ పై గతంలో 12 శాతం5 శాతం ఉండేదని ఇప్పుడు నిల్ 5 శాతం ఉందని(7 నుండి12 శాతం వరకు పొడవు ) మొదలైన వాటిపై కూడా గరిష్ట పొడవు కలదని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, మున్సిపల్ మేనేజర్ మోహిద్దీన్, ఆర్వో అనిల్ కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ స్నేహప్రియ, టి.పి.ఓ ఇందిరా, జీఎస్టీ ఆఫీసర్ యోగేంద్ర నాయుడు, చాణిక్య, మెప్మా సి ఎం ఎం బాబా, ప్రజా ప్రతినిధులు కాఖా పీర్, బి ఆర్ సి కుమార్, ఏరియా ఆసుపత్రి కమిటీ చైర్మన్ నాగరాజ్, సి ఓ, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.